www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
17 నవంబర్ 2026
సంపుటి:4 సంచిక: 309

విశాల భారతి

తెలుగు దినపత్రిక

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భారీ ఊరట



- పాత ఇళ్ల పట్టాలు తిరిగి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప, వాంబే లబ్ధిదారులకు ఊరట
- రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- తహసీల్దార్ కార్యాలయాల్లోని పత్రాల అప్పగింతకు ఆదేశాలు
- ఆస్తి లావాదేవీలు, బ్యాంకు రుణాల ఇబ్బందులకు పరిష్కారం
- పత్రాల పంపిణీకి అర్హుల గుర్తింపు ప్రక్రియ

03

పవర్‌స్టార్‌ది వారాహి అయితే.. నాది 'భైరవ'



- త్వరలో 'భైరవ యాత్ర' చేపడతామని కవిత ప్రకటన
- హరీష్ రావు అవినీతిపై విచారణకు డిమాండ్
- రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం కోరిన కవిత
- కరువుపై ప్రధాని వద్ద సీఎం ప్రస్తావించలేదని విమర్శ
- కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు
- ఇంటర్ బోర్డు రద్దుకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం


03



రేవంత్ వల్లే తాగునీటి కష్టాలొచ్చినయ్

- రేవంత్ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌కు నీటి కష్టాలన్న ఈటల
- రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- నిరుద్యోగులు, విద్యార్థులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదని మండిపాటు
- సోనియా పుస్తకంలో అబద్ధాలు, రాహుల్ వ్యాఖ్యలపై ఈటల ఆగ్రహం
- మోదీ, దేశ ప్రతిష్టపై విమర్శలు సహించబోమని హెచ్చరిక
- 2028లో కాంగ్రెస్‌కు అధికారం దక్కదని ఈటల జోస్యం

03



గోకుల్ నగర్‌లో చీకటి రాజ్యం.. దొంగలకు అడ్డాగా కాలనీ!

- రోడ్ నెంబర్ 1, 2, 3, 4లో అర్ధరాత్రి వీధి దీపాలు బంద్!
- పది రోజులుగా ఇదే పరిస్థితి.. బైకుల నుంచి పెట్రోల్, వాహనాల విడిభాగాల చోరీ!
- కూలిపోయిన ప్రహరీ గోడ.. గంజాయి సేవిస్తున్న గుర్తుతెలియని వ్యక్తుల సంచారం?
- అధికారుల నిర్లక్ష్యంపై గోకుల్ నగర్ వాసుల ఆగ్రహం

06



నీటి కొరతపై సీఎం, మంత్రి చెరోమాట

- హైదరాబాద్‌లో సరఫరా ఆగం
- 750 ఎంజీడీలకు 500 సరఫరా
- ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధ్వజం

02

తెలంగాణలో పెరుగుతున్న ధరలు సామాన్యుల నెలవారీ బడ్జెట్‌ను గట్టిగానే దెబ్బతీస్తున్నాయి. కిరాణా సరుకులు, కూరగాయలు, ఇతర నిత్యావసరాల కోసం గతంలో కంటే ఎక్కువ డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది. జాతీయ గణాంక కార్యాలయం విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ ప్రకారం అక్టోబరులో రాష్ట్ర రిటైల్ ద్రవ్యోల్బణం 7.26 శాతానికి చేరుకుంది. సెప్టెంబరులో 6.64 శాతంగా ఉన్న ఈ రేటు ఒక్క నెలలోనే 0.62 శాతం పాయింట్లు పెరిగింది. 2026లో తొలిసారిగా ఏడు శాతం మార్కును దాటడం గమనార్హం. దేశవ్యాప్తంగా అత్యధిక ద్రవ్యోల్బణం నమోదైన ఆరు రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ముఖ్యంగా వరుసగా పది నెలలపాటు జాతీయ సగటు కంటే రాష్ట్రంలో ధరల పెరుగుదల అధికంగా నమోదైంది. ఆదాయం పెద్దగా పెరగకపోయినా ఖర్చులు మాత్రం పెరుగుతుండటంతో మధ్యతరగతి కుటుంబాలు పొదుపు విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే రోజువారీ వినియోగంపై కూడా ప్రభావం పడే అవకాశముంది.

తెలంగాణలో ధరల మంట

తెలంగాణలో రిటైల్ ద్రవ్యోల్బణం 7.26 శాతానికి చేరింది

దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న ఆరు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి

వరుసగా పది నెలలుగా జాతీయ సగటు కంటే తెలంగాణలోనే అధికం

ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ ఉత్పత్తి తగ్గి ధరలు పెరిగే అవకాశం

గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 8.05 శాతంగా నమోదు

బియ్యం సహా నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ద్రవ్యోల్బణం పెరుగుదలను నెలలవారీగా చూస్తే పరిస్థితి మరింత స్పష్టమవుతోంది. జనవరిలో 4.92 శాతంగా నమోదైన రేటు ఫిబ్రవరిలో 5.02 శాతానికి చేరింది. మార్చిలో 5.83 శాతం, ఏప్రిల్‌లో 5.81 శాతంగా కొనసాగింది. మేలో 6.15 శాతానికి పెరగగా, జూన్‌లో 6.36 శాతాన్ని తాకింది. జులైలో 6.32 శాతం, ఆగస్టులో 6.27 శాతానికి స్వల్పంగా తగ్గినా ఆ ఊరట ఎక్కువకాలం నిలవలేదు. సెప్టెంబరులో మళ్లీ 6.64 శాతానికి చేరి అక్టోబరులో ఏడాది గరిష్ఠ స్థాయిని నమోదు చేసింది. మరోవైపు దేశవ్యాప్తంగా రిటైల్ మిగతా 2లో..



కరువు బాధ్యత కాంగ్రెస్‌దే

- బీఆర్ఎస్ ప్రాజెక్టులతో కరువును ఎదుర్కోవచ్చన్న హరీశ్ రావు
- ప్రాజెక్టులు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- సిద్ధిపేటకు యంగ్ ఇండియా స్కూల్ కేటాయించలేదని ప్రశ్న
- బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుపై ప్రభుత్వాన్ని నిలదీత
- రుణమాఫీ, రైతుబంధు హామీలు నెరవేర్చలేదని ఆరోపణ
- హామీలు అమలు చేస్తేనే రేవంత్‌కు స్వాగతమని వ్యాఖ్య

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో కరువు పరిస్థితులు రాజకీయంగా మరోసారి వేడిని రాజేస్తున్నాయి. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న వేళ నీటి నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, రైతులకు అందాల్సిన నీళ్ల అంశాలు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కేంద్రంగా మారాయి. ముఖ్యంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు కరువును ఎదుర్కొనే సామర్థ్యం ఉందని, మిగతా 2లో..



రేవంత్ పాలనలో ఆదాయం డౌన్

- కమర్షియల్ ట్యాక్స్ నివేదికతో రేవంత్ సరార్ గుండెల్లో రైళ్లు
- రాష్ట్ర ఖజానాకు భారీ గండి.. సంక్షేమ పథకాలకు పాతరేనా?
- ఇప్పటికే నిలిచిపోయిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్



పెళ్లె పల్లెలకు ఇంటింటికీ ఇంటర్నెట్

- భారత్‌నెట్‌తో టీ-ఫైబర్ ఒప్పందం.. టీ-ఫైబర్‌కు రూ.3,185 కోట్ల నిధులు
- మూడు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు అమలు..
- ఉమ్మడి కరీంనగర్‌లో 1,179 పంచాయతీలకు ఇంటర్నెట్
- గ్రామాలకు సరసమైన ధరకే హైస్పీడ్ సేవలు.. ఫైబర్ సేవల విస్తరణకు కొత్త చర్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విప్లవానికి మరో కీలక ముందడుగు పడుతోంది. ఇప్పటివరకు పట్టణాలకే ఎక్కువగా పరిమితమైన హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను పల్లెల్లోని ప్రతి ఇంటికి చేరవేసే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టాయి. సవరించిన భారత్‌నెట్ పథకంలో భాగంగా కేంద్ర మిగతా 2లో..



టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌కు కోట్లాది ఆస్తులు

- గుండు వాణిపై ఏసీబీ కేసు నమోదు
- ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- రూ.6.76 కోట్ల ఆస్తులు గుర్తింపు

03

- ప్లాట్లు, ఇళ్లు, వ్యవసాయ భూములు గుర్తింపు
- రూ.1.30 కోట్ల షేర్లు, రూ.50 లక్షల పెట్టుబడులు
- ఆస్తులపై ఏసీబీ లోతైన విచారణ

పాత పెన్షన్ కోసం ఉద్యోగుల పోరు

- ఓపీఎస్ పునరుద్ధరణ కోసం 17న ఉద్యోగుల సామూహిక సెలవు
- జిల్లా కేంద్రాల్లో ధర్మదీక్షలకు సీపీఎస్ ఉద్యోగుల పిలుపు
- 2.15 లక్షల మంది నిరసనలో పాల్గొనే అవకాశం
- ఉద్యోగుల 42 డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ విజ్ఞప్తి
- పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అమలుకు ఉద్యోగుల డిమాండ్
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత, దివ్యాంగులకు రిజర్వేషన్లు కోరిన జేఏసీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుంచి మరోసారి ఉద్యమ స్వరం వినిపిస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ డిమాండ్ ఇప్పుడు మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ ఉద్యోగ సంఘాలు మరో పోరాటానికి సిద్ధమయ్యాయి. ఈ నెల 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవు పాటించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించి మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ నిరసనకు పిలుపునివ్వడం రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్మదీక్షలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సంఘం భావిస్తోంది. ఇప్పటికే ఉద్యోగుల నుంచి భారీగా మద్దతు లభిస్తుండటంతో ఈ నిరసన కార్యక్రమం ఎంతటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మిగతా 2లో..

నీటి కొరతపై సీఎం, మంత్రి చెరోమాట

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

'హైదరాబాద్ మహానగరంలో నీటి కొరతపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెరోమాట చెప్తున్నారు. భయంకరమైన కరువొస్తుందని చుక్క చుక్క ఒడిసిపట్టుకోవాలని సీఎం అంటుంటే, మంత్రి ఉత్తమ్ మాత్రం అదేం లేదంటూ బుకాయిస్తున్నారు' అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌కు 750 ఎంజీడీలు అవసరం ఉండ గా 500 ఎంజీడీలే సరఫరా చేస్తున్నారని తెలిపారు. జలమండలి అధికారు లు మాత్రం 580 ఎంజీడీలు అందిస్తున్నామని తప్పుడు లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. మరో 15 రోజుల్లో మంజీరా నుంచి వచ్చే 120 ఎంజీడీల సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. 3,22,000 కనెక్షన్లకు నీరు అందించలేని పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. కరువు వస్తుందని, కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నగర ఎమ్మెల్యేలు చెప్పి నా సర్కార్ పెద్దలు వినకుండా మూర్ఖంగా వ్యవహరించి కరువును ప్రజలపై రుద్దారని విరుచుకుపడ్డారు. కేసీఆర్ హయాంలో రూ.3, 800 కోట్లు వెచ్చించి 32 ఎస్టీపీలను నిర్మించారని గుర్తు చేశారు. ఇప్పుడు అవే ఎస్టీపీల ద్వారా వస్తున్న నీటినే ప్రభుత్వం గృహావసరాలకు అమ్ముకొంటున్నదని ధ్వజమెత్తారు. రోజూ 8 వేలకు పైగా నీటి ట్యాంకర్ల బుకింగ్ నగరంలో రోజూ 8 వేలకుపైగా నీటి ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారని, హైదరాబాద్‌లో నీళ్లు లేక జనం అల్లాడుతున్నారని బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. గచ్చిబౌలి, కొండాపూర్, మణికొండ, మాదాపూర్‌లో నీటి సరఫరా పరిస్థితి దారుణంగా ఉన్నదని తెలిపారు. 'సీఎం రేవంత్‌రెడ్డి తాగేందుకు నీళ్లు లేవు అంటడు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి హైదరాబాద్ నగరంలో నీళ్ల సమస్య లేదంటరు. జనాలు అసలు ఎవరి మా టలను నమ్మాలి?' అని సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. నగర గల్లీల్లో ఉత్తమ్ తిరిగితే..జనాలు బట్టలూడదీసి కొడుతారని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి సమస్య లేదంటూ మంత్రి ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

కరువు బాధ్యత కాంగ్రెస్‌దే

మొదటిపేజీ తరువాయి

వాటిని సరిగ్గా వినియోగిస్తే రైతులను, ప్రజలను కష్టాల నుంచి కాపాడవచ్చని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, దేవాదుల, సమ్మక్క బ్యారేజీ, సీతమ్మ సాగర్, పాలమూరు ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులు తెలంగాణకు నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో చేపట్టినవని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగించకుండా, అందుబాటులో ఉన్న నీటిని కూడా ఎత్తిపోసుకోవడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే రాష్ట్రంలో నీటి సమస్య మరింత తీవ్రమైందని ఆయన విమర్శించారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. కరువు అనేది కేవలం ప్రకృతి పరిస్థితులకు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, అందుబాటులో ఉన్న నీటిని ఎలా వినియోగించుకుంటున్నామనేది కూడా అంతే ముఖ్యమని తన వ్యాఖ్యల ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులను సమర్థంగా ఉపయోగించుకుంటే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు కొంతమేర ఉపశమనం కలిగేదని ఆయన వాదించారు. కాళేశ్వరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కరువు పరిస్థితులు ఉన్నాయని అంగీకరించడం మాత్రమే సరిపోదని, నీటి వనరులను అందుబాటులోకి తీసుకొచ్చి పంటలను కాపాడే చర్యలు చేపట్టాలని సూచించారు. అయితే ఇక్కడ కీలకమైన అంశం ప్రాజెక్టుల నిర్మాణం మాత్రమే కాకుండా వాటి ప్రస్తుత సామర్థ్యం, నిర్వహణ, నీటి లభ్యత, పంపింగ్ వ్యవస్థల పనితీరు కూడా. వీటిపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. అటు బీఆర్ఎస్ తన హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ప్రయోజనాలను ప్రస్తావిస్తుండగా, ఇటు కాంగ్రెస్ వాటి పనితీరు, పూర్తిస్థాయి వినియోగంపై తన వైఖరిని వివరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే సమయంలో సిద్దిపేట నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి అంశాలను కూడా హరీశ్ రావు ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా 87 నియోజకవర్గాలకు యంగ్ ఇండియా స్కూల్స్ మంజూరు చేసిన ప్రభుత్వం సిద్దిపేటకు మాత్రం ఎందుకు కేటాయించలేదని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. సిద్దిపేట



కూడా తెలంగాణలో భాగమేనని, అక్కడి విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గంపై వివక్ష చూపుతున్నారనే భావన కలిగేలా ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రకటించిన బ్రేక్‌ఫాస్ట్ పథకం కూడా సిద్దిపేటలో ఇప్పటివరకు ప్రారంభం కాలేదని ఆరోపించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడం వంటి అంశాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకూడదని ఆయన వ్యాఖ్యల సారాంశం. ఈ విమర్శలతో సిద్దిపేట అభివృద్ధి అంశం కూడా రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. నియోజకవర్గాల మధ్య అభివృద్ధి కార్యక్రమాల కేటాయింపుల్లో సమానత్వం పాటిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యకు సంబంధించిన పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా అన్నిప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే అంశాన్ని హరీశ్ రావు తెరపైకి తీసుకొచ్చారు. మరోవైపు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల విషయంలోనూ హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో గతంలో ప్రాజెక్టులు ప్రతిపాదించారని, ఆ లోపాలను సరిదిద్దే ఉద్దేశంతోనే నీళ్లు అందుబాటులో ఉన్న ప్రాంతాలకు అనుగుణంగా ప్రాజెక్టుల నిర్మాణంలో మార్పులు చేశామని వివరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన ఖర్చు వృథా కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకుందని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్ తన పదేళ్ల పాలనలో చేపట్టిన సాగునీటి పనులను సమర్థించుకోవడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచే వ్యూహం కనిపిస్తోంది. అయితే ప్రాజెక్టుల విషయంలో ఎవరి వాదన సరైనదనే దానికంటే వాటి ద్వారా ప్రస్తుతం ఎంత నీరు అందుబాటులో ఉంది, ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతోంది, పెండింగ్ పనులు ఏమిటి అనే వివరాలు ప్రజలకు తెలియాల్సి ఉంది. మరోవైపు సిద్దిపేట పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై కూడా హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కొమురవెల్లి మల్లన్న సాక్షిగా రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి పూర్తిగా అమలు చేయలేదని, రైతుబంధు విషయంలోనూ మాట నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ఈ హామీలను నెరవేర్చిన తర్వాతే ముఖ్యమంత్రి సిద్దిపేటకు రావాలని ఆయన వ్యాఖ్యానించారు. రైతుల రుణమాఫీ, రైతుబంధు అంశాలను ప్రస్తావిస్తూ హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు ఈ రాజకీయ పోరులో అత్యంత కీలకంగా మారాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు అనేది ఏ ప్రభుత్వానికైనా ప్రధానమైన బాధ్యత. ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయం, రుణాల నుంచి ఉపశమనం, సాగునీటి సదుపాయం నేరుగా వారి ఆర్థిక పరిస్థితిని ప్రభావితం చేస్తాయి. అందుకే ఈ అంశాలను ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉపయోగిస్తోంది. రుణమాఫీ పూర్తిగా అమలు చేసి, రైతుబంధు నిధులు విడుదల చేస్తేనే ముఖ్యమంత్రికి తాను స్వాగతం పలుకుతానని హరీశ్ రావు ప్రకటించడం రాజకీయంగా సవాల్ విసిరినట్లయింది. మొత్తంగా చూస్తే తెలంగాణలో కరువు పరిస్థితులు, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, యంగ్ ఇండియా స్కూల్స్ కేటాయింపు, బ్రేక్‌ఫాస్ట్ పథకం, రైతు రుణమాఫీ, రైతుబంధు.. ఇలా అనేక అంశాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్ రావు నిలదీశారు. అయితే ఈ విమర్శలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, బీఆర్ఎస్ కూడా తన హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై స్పష్టమైన వివరాలు ప్రజల ముందు ఉంచాల్సి ఉంటుంది. చివరకు రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా, కరువు సమయంలో రైతులకు నీళ్లు అందడం, విద్యార్థులకు పథకాలు చేరడం, ఇచ్చిన హామీలు అమలు కావడమే తెలంగాణ ప్రజలు కోరుకునే అసలైన ఫలితం.



తెలంగాణలో ధరల మంట

మొదటిపేజీ తరువాయి

ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 5.54 శాతం ఉండగా, అక్టోబరులో 6.09 శాతానికి పెరిగింది. అంటే తెలంగాణ జాతీయ సగటు కంటే 1.17 శాతం పాయింట్లు ముందుంది. ఈ వ్యత్యాసం రాష్ట్రంలో వినియోగదారులపై ధరల ఒత్తిడి ఎక్కువగా ఉందని సూచిస్తోంది. ముఖ్యంగా ఆహారం, రోజువారీ సేవల కోసం వెచ్చించే మొత్తం పెరగడం కుటుంబాల ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేస్తోంది. తెలంగాణలో పట్టణాల కంటే పల్లెల్లోనే ధరల సెగ ఎక్కువగా కనిపిస్తోంది. అక్టోబరులో గ్రామీణ ద్రవ్యోల్బణం 8.05 శాతానికి చేరగా, పట్టణ ప్రాంతాల్లో 6.68 శాతంగా నమోదైంది. జాతీయ గ్రామీణ సగటు 6.63 శాతంతో పోలిస్తే రాష్ట్ర పల్లెల్లో ఈ రేటు 1.42 శాతం పాయింట్లు అధికంగా ఉంది. వ్యవసాయ ఉత్పత్తిలో మార్పులు కూడా ఈ పరిస్థితికి కారణమై ఉండవచ్చని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్‌కు చెందిన విజయ్ కుమార్ వెన్నా అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులు తగ్గితే మార్కెట్‌లో సరఫరా తగ్గి ఆహార ధరలు పెరిగే అవకాశముందని వివరించారు. అయితే దీనికి సంబంధించిన కచ్చితమైన గణాంకాలు ఇంకా స్పష్టంగా లేవు. గ్రామీణ కుటుంబాల్లో ఆదాయ వనరులు పరిమితంగా ఉండటం వల్ల నిత్యావసరాల ఖర్చు పెరిగితే ఇతర అవసరాలకు డబ్బులు కేటాయించడం కష్టమవుతుంది. ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులపై ఈ భారం ఎక్కువగా పడే అవకాశముంది. దేశవ్యాప్తంగా ఆహార పదార్థాల ధరల పెరుగుదల కూడా ఆందోళన కలిగిస్తోంది. సెప్టెంబరులో 7.74 శాతంగా ఉన్న జాతీయ ఆహార ద్రవ్యోల్బణం అక్టోబరులో 8.94 శాతానికి చేరుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో 9.09 శాతం, పట్టణాల్లో 8.68 శాతంగా నమోదైంది. తెలంగాణలో బియ్యం ధరల పెరుగుదల కూడా కుటుంబాల నెలవారీ ఖర్చులను ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా జాతీయ స్థాయిలో ఉల్లి ధరల ద్రవ్యోల్బణం 116.22 శాతానికి చేరడం విశేషం. వెల్లుల్లిలో 60.74 శాతం, అల్లంలో 48.32 శాతం, నిమ్మకాయల్లో 47.30 శాతం నమోదైంది. వెండి ఆభరణాల ధరల ద్రవ్యోల్బణం 52.39 శాతంగా ఉండటం మరో ఆసక్తికరమైన అంశం. ఈ గణాంకాలు గత ఏడాది ఇదే కాలంతో పోల్చిన ధరల పెరుగుదలను సూచిస్తాయి. కూరగాయలు, మసాలా దినుసులు వంటి నిత్యావసరాల ధరలు పెరిగితే ఆ ప్రభావం నేరుగా వంటింటి బడ్జెట్‌పై పడుతుంది. దీంతో ప్రజలు కొనుగోళ్ల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ద్రవ్యోల్బణం ప్రభావం కేవలం మార్కెట్‌లో వస్తువుల ధరలకే పరిమితం కాదు. ప్రజల జీవన ప్రమాణాలు, పొదుపు సామర్థ్యం, భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలపై కూడా పడుతుంది. ఉదాహరణకు నెలకు రూ.20 వేల ఆదాయం ఉన్న కుటుంబం ఆహారం, ఇంటి అద్దె, విద్య, వైద్యం కోసం ఇప్పటికే ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తుంటే ధరల పెరుగుదల అదనపు భారంగా మారుతుంది. ముఖ్యంగా స్థిరమైన జీతాలు పొందేవారు, రోజువారీ కూలీలు, తక్కువ ఆదాయ వర్గాలు ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటాయి. తెలంగాణలో గ్రామీణ ద్రవ్యోల్బణం అధికంగా ఉండటం వల్ల పల్లెల్లో కొనుగోలు శక్తి తగ్గే ప్రమాదముంది. దీనిని నియంత్రించేందుకు వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా మెరుగుపరచడం, నిల్వ సదుపాయాలు పెంచడం, మార్కెట్‌లో నిత్యావసరాల లభ్యతను నిర్ధారించడం అవసరం.

పాత పెన్షన్ కోసం ఉద్యోగుల పోరు



మొదటిపేజీ తరువాయి

హామీల అమలును ఉద్యోగ సంఘాలు ఇప్పుడు ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు ఉన్నట్లు యూనియన్ వెల్లడించింది. వీరిలో 45 వేల మంది అత్యవసర సేవలకు సంబంధించిన విభాగాల్లో పనిచేస్తుండటంతో మిగిలిన ఉద్యోగుల భాగస్వామ్యంతో నిరసనను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే లక్షన్నర మందికి పైగా ఉద్యోగులు సామూహిక సెలవుల కోసం దరఖాస్తులు సమర్పించినట్లు సంఘం ప్రకటించింది. మొత్తంగా 2.15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ ఆందోళనలో పాల్గొనే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మరోవైపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కూడా ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో జరగనున్న ధర్మదీక్షలో పాల్గొంటానని వెల్లడించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇది కేవలం పెన్షన్ విధానానికి సంబంధించిన ఆందోళన మాత్రమే కాదు. ఉద్యోగ విరమణ తర్వాత తమ ఆర్థిక భవిష్యత్తుపై ఉద్యోగుల్లో ఉన్న ఆందోళనకు ప్రతిరూపంగా ఈ ఉద్యమం కనిపిస్తోంది. సీపీఎస్ విధానంలో ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం కట్ అవుతుండగా, పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ భరోసాపై పాత విధానంతో పోలిస్తే భిన్నమైన పరిస్థితులు ఉంటాయనే అభిప్రాయం ఉద్యోగుల్లో ఉంది. అందుకే ఓపీఎస్ పునరుద్ధరణ తమ ప్రధాన లక్ష్యమని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కూడా ప్రభుత్వానికి కీలక డిమాండ్లు వినిపించింది. హైదరాబాద్ రెవెన్యూ భవన్‌లో జరిగిన అత్యవసర సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్పు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చిన విషయాన్ని జేఏసీ నేతలు గుర్తుచేశారు. అయితే నెలలు గడుస్తున్నా ఆ హామీ కార్యరూపం దాల్చకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి పెన్షన్ మార్పుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాదు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మొత్తం 42 అంశాలతో కూడిన డిమాండ్ల జాబితాను ప్రభుత్వం ముందుంచారు. రెండో వేతన సవరణ సంఘం సిఫార్సులను 2023 జూలై 1 నుంచి అమలు చేయాలని, 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను మూడు నెలల్లో చెల్లించడంతో పాటు గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలని ప్రతిపాదించారు. పట్టణాల్లో హెచ్ఆర్ఏను 35 శాతానికి, జిల్లా కేంద్రాల్లో 30 శాతానికి పెంచాలని కోరడం కూడా ఈ డిమాండ్లలో ముఖ్యమైనది. ఉద్యోగుల సమస్యలు పెన్షన్‌తోనే ముగిసిపోవడం లేదు. విద్యాశాఖ నుంచి వైద్య ఆరోగ్య శాఖ వరకు అనేక విభాగాల్లో పేరుకుపోయిన సమస్యలను జేఏసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధానాన్ని తీసుకురావాలని కోరింది. మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కింద జీతాలు చెల్లించాలని ప్రతిపాదించింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన పంచాయతీ కార్యదర్శుల సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేసింది. దివ్యాంగ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లను మూడు శాతం నుంచి నాలుగు శాతానికి పెంచాలని, బదిలీల్లో ప్రాధాన్యత కోసం వైకల్య అర్హత పరిమితిని 70 శాతం నుంచి 40 శాతానికి తగ్గించాలని కోరింది. వేసవి సెలవుల్లోనూ కన్వేయన్స్ అలవెన్స్ ఇవ్వాలని సూచించింది. రెవెన్యూ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ టెక్నికల్ సిబ్బంది సేవలను కొనసాగించడం, గ్రామ పాలన అధికారులకు కార్యాలయ భవనాలు నిర్మించడం, వైద్య శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం వంటి అంశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అంటే ఉద్యోగ సంఘాలు ఇప్పుడు ఒక్క పెన్షన్ సమస్యనే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలోని విస్తృత సమస్యలన్నింటికీ పరిష్కారం కోరుతున్నాయి. మొత్తంగా చూస్తే తెలంగాణలో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి ఒక స్పష్టమైన సంకేతం ఇస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, గతంలో జరిగిన చర్చలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఇక ఆలస్యం చేయకుండా నిర్ణయాలు తీసుకోవాలని పట్టుబడుతున్నాయి. ముఖ్యంగా ఓపీఎస్ పునరుద్ధరణ విషయంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు కూడా ఇప్పటివరకు జరగకపోవడం ఉద్యోగుల్లో అసహనాన్ని పెంచుతోంది. అయితే పాత పెన్షన్ విధానం అమలుకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలు, ప్రభుత్వంపై పడే దీర్ఘకాలిక భారం వంటి విషయాలను కూడా ప్రభుత్వం పరిశీలించాల్సి ఉంటుంది. మరోవైపు ఉద్యోగుల దృష్టిలో ఇది వారి పదవీ విరమణ జీవితానికి సంబంధించిన భద్రతా పోరాటం. అందుకే ఈ నెల 17న జరిగే సామూహిక సెలవు, జిల్లా కేంద్రాల్లో ధర్మదీక్షలు ఉద్యమానికి కీలక మలుపుగా మారే అవకాశం ఉంది.

పల్లె పల్లెలకు ఇంటింటికీ ఇంటర్నెట్

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి చెందిన డిజిటల్ భారత్ నిధి, తెలంగాణ టీఫైబర్ మధ్య కుదిరిన ఒప్పందం ఇప్పుడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు కొత్త ఆశలు కల్పిస్తోంది. ఈ ఒప్పందం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుండటంతో, గత కొంతకాలంగా టీఫైబర్‌ను వేధిస్తున్న నిధుల కొరత సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. కేవలం ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడం మాత్రమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రభుత్వ సేవలు ఇలా ప్రతి రంగంలోనూ డిజిటల్ సౌకర్యాలను గ్రామీణ ప్రజలకు చేరువ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. డిజిటల్ సేవలు అందుబాటులో లేక గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడంలో ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. భారత్‌నెట్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణలో ఈ లక్ష్యాన్ని టీఫైబర్ ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేకంగా డక్ట్ వైర్ వ్యవస్థను ఏర్పాటు చేసి, దాని ద్వారా ప్రతి ఇంటికి ఫైబర్ ఇంటర్నెట్ కనెక్షన్ అందించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోనే 1,179 గ్రామ పంచాయతీలకు, 482 ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉన్నాయి. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్‌లో 308 గ్రామ పంచాయతీలు, 140 ప్రభుత్వ కార్యాలయాలు, పెద్దపల్లిలో 252 పంచాయతీలు, 102 కార్యాలయాలు, జగిత్యాలలో 365 పంచాయతీలు, 140 కార్యాలయాలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 254 పంచాయతీలు, 100 ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇంకా అనేక గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సేవలను విస్తరించాల్సి ఉంది. తాజాగా కేంద్రం రూ.3,185 కోట్ల నిధుల కేటాయింపునకు ఆమోదం తెలపడంతో ఈ విస్తరణ ప్రక్రియకు అవసరమైన ఆర్థిక బలం చేకూరింది. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలు ఆసక్తికర ఫలితాలను అందిస్తున్నాయి. పెద్దపల్లి, నారాయణపేట, సంగారెడ్డి జిల్లాల్లో టీఫైబర్ సేవలను విస్తరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్ డిజిటల్ సదుపాయాల వినియోగానికి మంచి ఉదాహరణగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఇంటర్నెట్ ఎంత కీలకమో ఈ ప్రయోగం స్పష్టం చేస్తోంది. విద్యార్థులు ఆన్‌లైన్ విద్యను అభ్యసించడానికి, రైతులు వ్యవసాయ సమాచారాన్ని తెలుసుకోవడానికి, యువత ఉద్యోగ అవకాశాలను వెతుక్కోవడానికి, సాధారణ ప్రజలు ప్రభుత్వ సేవలను ఇంటి నుంచే పొందడానికి వేగవంతమైన ఇంటర్నెట్ ఎంతో ఉపయోగపడుతుంది. రాబోయే రోజుల్లో ఇలాంటి ఏఐ ల్యాబ్‌లు, డిజిటల్ సేవా కేంద్రాలు మరిన్ని గ్రామాలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఇక ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి కనెక్షన్లు ఏర్పాటు చేయడం ఒక్కటే సరిపోదు. వాటి నిర్వహణ, నాణ్యత కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఫైబర్ పైపులు దెబ్బతినడం, కేబుళ్ల నిర్వహణలో సమస్యలు, గ్రామ పంచాయతీల పరిధిలో సాంకేతిక లోపాలు కారణంగా ఇంటర్నెట్ సేవలు ఆశించిన స్థాయిలో అందడం లేదు. కొత్తగా కేటాయించిన నిధులతో అవసరమైన రూటర్లు, కేబుళ్లు, ఇతర సాంకేతిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. ఇప్పటికే ఉన్న నెట్‌వర్క్ వ్యవస్థలో లోపాలను సరిచేసి, కనెక్షన్లను మరింత సమర్థంగా నిర్వహించాల్సి ఉంటుంది. వినియోగదారులకు సరసమైన ధరలకే హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలన్నది ఈ కార్యక్రమంలోని మరో ముఖ్యమైన అంశం. ఇళ్లలో కంప్యూటర్లు, స్మార్ట్ టీవీలు, ఇతర డిజిటల్ పరికరాల వినియోగానికి అవసరమైన కనెక్టివిటీ కల్పించడంతో పాటు, 4జీ, 5జీ నెట్‌వర్క్ సేవలకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు కూడా ఉపయోగపడనున్నాయి. అయితే ఫైబర్ కనెక్షన్, వైర్‌లెస్ నెట్‌వర్క్ సేవల మధ్య తేడాలను దృష్టిలో పెట్టుకొని, ప్రతి ప్రాంతానికి తగిన సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం అవసరం. మొత్తంగా చూస్తే టీఫైబర్, భారత్‌నెట్ ఒప్పందం తెలంగాణ గ్రామీణ ప్రాంతాల భవిష్యత్తుకు కీలకమైన పెట్టుబడిగా చెప్పవచ్చు. ఇప్పటివరకు ఇంటర్నెట్ కోసం పట్టణాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉన్న అనేక గ్రామాలకు స్థానికంగానే డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా విద్యార్థులకు

రేవంత్ వల్లే తాగునీటి కష్టాలొచ్చినయ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సీఎం రేవంత్‌రెడ్డికి సోయి లేకనే హైదరాబాద్ కష్టాలొచ్చాయని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి మూటలు పంపేదాని మీదున్న ఇంట్రెస్ట్ తెలంగాణ ప్రజల మీద లేదన్నారు. సోనియా పుస్తకం లో అబద్ధాలు రాస్తే.. రాహులేమో దేశంలో అల్లర్లు జరగాలని కోరుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీని విమర్శిస్తే సహించమని తేల్చి చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో సోమవారం నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల ను, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్‌కు పార్లమెంట్‌లో మాట్లాడడం చేతకాదన్నారు. "రాబోయే కాలంలో ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని, కరువు పరి స్థితులు ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడతారని ఏడాది ముందే శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ వ్యవస్థలు హె చ్చరించాయి. దీనిపై నేనే స్వయంగా తొలి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశాను. 'రేవంత్ రెడ్డి గారూ.. మీ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ మీ కాళ్లు మాత్రం తంగేళ్లు దాటడం లేదు. భూమి మీద ఉండి ఆలోచించండి' అని హితవు పలికాను. రాబోయే తాగు, సాగునీటి , భూగర్భ జలాలు అడు గంటిపోవడం, కరెంటు సమస్యలపై ముందుగానే ఆలోచించాలని కోరాను. కేసీఆర్ మీద కోపం ఉంటే ఉండొచ్చు, కానీ ఆ కోపంతో తెలంగాణ రైతాంగాన్ని



శిక్షించవద్దని కోరినా పట్టించుకోలేదు. ఫలితంగా ఇవాళ హైదరాబాద్ నగరంలోనూ, రాష్ట్రవ్యాప్తం గా తాగునీరు లేక, బోర్లుబావులు ఎండుకుపోయి హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు" అని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయినప్పటికీ, చేతికి వచ్చిన కాస్త ధాన్యాన్ని అమ్ముకోవడానికి వెళ్తే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవని ఈటల మండిపడ్డారు. "కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేసినా గన్నీ బస్తాలు లేవు, హమాలీ వ్యవస్థ లేదు, కాంటాలు లేవు, తార్పాలిన్లు లేవు. కనీస ధర్మంగా అఖిలపక్ష సమావేశం పెట్టి రైతాంగ సమస్య లపై చర్చించాల్సిన సంస్కారం కూడా సీఎంకు లేదు. 'నాకు తెలవదా.. అన్నీ నేనే చేస్తా' అనే అహంకార ధోరణితో వ్యవహరిస్తూ రైతులను రోడ్డున పడేశారు" అని ధ్వజమెత్తారు. నిరుద్యోగులను మోసం చేసి, ప్రైవేట్ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులను పట్టిం చుకోని ప్రభుత్వం.. 'ప్రోగ్రెసివ్ అలయన్స్' పేరుతో హైదరాబాద్‌లో కాంక్లేవ్ నిర్వహించడాన్ని ఈటల తప్పుబట్టారు. "ఈ సమ్మిట్ పరిశ్రమల స్థాపనకో, ని రుద్యోగ సమస్య పరిష్కారానికో కాదు. మోదీ, సుప్రీం కోర్టు, ఈసీ వంటి వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ప్రపంచ దేశాల ముందు భారత్ ప్రతిష్టను, గౌరవాన్ని మట్టి కలిపేందుకే రాహుల్ గాంధీ ఈ కార్యక్రమం నిర్వహించారు. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి అప్పోజిషన్ లీడర్‌గా ఉండి రాహుల్ మాట్లాడుతున్న తీరు చూసి భారత జాతి సిగ్గుతో తల దించుకుంటోంది. పార్లమెంట్‌లో మాట్లాడే సత్తా లేక, వాస్తవాలు ధైర్యంగా చెప్పలేక బయట అబద్ధా లతో అశాంతిని సృష్టించాలనే నీచమైన ఆలోచన చేస్తున్నారు" అని మండిపడ్డారు. శ్రీలంక, నేపాల్, అఫ్గానిస్తాన్ తరహాలో దేశంలో అల్లర్లు జరగాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారని, కానీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వంలోనే సురక్షితంగా ఉన్నా రని స్పష్టం చేశారు. సోనియా గాంధీ పుస్తకావిష్కరణ, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "జవహర్ లాల్ నెహ్రూ కాలంలోనే ఎల్ఐసి కుంభకోణం, మిలటరీ జీపుల కొనుగోళ్ల స్కామ్ జరిగాయి. బోఫోర్స్ నుంచి 2G, కోల్ స్కామ్ వరకు.. సొంత మంత్రులే జైలుకు వెళ్లిన చరిత్ర కాంగ్రెస్‌ది. మోదీ గారి 12 ఏళ్ల పాలనలో ఎక్కడా చిన్న మచ్చ కూడా లేకుండా దేశం గర్వపడే లా పాలన సాగుతుంటే, గుడ్డి ద్వేషంతో, అధికారం కోల్పోతామనే డెస్‌పరేషన్‌లో కాంగ్రెస్ నాయకులు పిచ్చి పనులు చేస్తున్నారు" అని విమర్శించారు. దేశంలో ప్రస్తుతం కేవలం నాలుగు రాష్ట్రాలకే (కేరళ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ) కాంగ్రెస్ పరిమితమైందని, కర్ణాటక, తెలంగాణల్లో 3040% ప్రభుత్వాలు నడుస్తున్నాయని, హిమాచల్ ప్రదేశ్‌లో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "హైదరాబాద్‌కు వచ్చి మోదీని, దేశ ప్రతిష్ట ను భంగపరిచే ప్రయత్నం చేస్తే ఖబర్దార్! రేవంత్ రెడ్డి గారూ.. మీ ప్రభుత్వం గాన్ కేస్ (అవుట్). 2028 ఎన్ని కల్లో మీ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు. ఉన్నన్ని రోజులు ఇచ్చిన హామీలు ఏంటో, ఏం చేస్తారో చెప్పండి తప్ప ఇట్లాంటి దిగజారుడు రాజకీయాలు చేయవద్దు. బీజేపీ ఈ పరిణామాలను నిశితంగా గమ నిస్తోంది. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కొట్లాడి, తగిన విధంగా బుద్ధి చెప్పే సత్తా భారతీయ జనతా పార్టీకి ఉంది. వెంటనే వాస్తవంలోకి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించే మార్గం చూడాలి" అని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావే శంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కర్ణాటక రాష్ట్రం సహ ప్రభారి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీను, మండల అధ్యక్షులు గుం టిపల్లి సత్యం, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మహేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవర్‌స్టార్‌ది వారాహి అయితే..
నాది 'భైరవ'

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆమె, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లేం దుకు సిద్ధమవుతున్నారు. జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వారాహి వాహనంతో యాత్ర చేపట్టిన తరహాలోనే, తాను కూడా 'భైరవ యాత్ర' పేరుతో ప్రజాక్షేత్రంలోకి వస్తానని ప్రకటించడం రాజకీయంగా ఆసక్తి కరంగా మారింది. పాంచజన్య సంకల్పంలో భాగంగా భైరవ వాహనంపై రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని ఆమె వెల్లడించారు. ఈ ప్రక టనతో తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ ప్రచారానికి తెరలేవబోతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి తనకంటూ ప్రత్యేక రాజకీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్న కవితకు ఈ యాత్ర కీలకంగా మారనుంది. కేవలం రాజకీయ పర్యటనగానే కాకుండా, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ తన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవాల న్నది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. మరోవైపు మాజీ మంత్రి హరీష్‌రావును లక్ష్యంగా చేసుకుని కవిత చేసిన వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీ యాల్లో చర్చనీయాంశంగా మారాయి. హరీష్ రావు అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. ఈ అంశాన్ని కేవలం రాజకీయ విమ ర్శలకే పరిమితం చేయకుండా, ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడంతో పాటు చట్టపరమైన మా ర్గాలను కూడా అనుసరిస్తామని ప్రకటించారు. తన దగ్గర ఉన్నాయని చెబుతున్న ఆధారాలను సీబీసీఐడీతో పాటు కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు పంపిస్తామని వెల్లడించారు. తప్పు చేసిన వ్యక్తు లు ఎంతటి వారైనా శిక్ష పడాలన్నదే తమ విధా నమని పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలు రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీ స్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా గతంలో బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న నేతల మధ్య ఇప్పుడు బహిరంగంగా విమర్శలు, ఆరో పణలు చోటుచేసుకోవడం ఆ పార్టీ రాజకీయ పరిస్థితులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఆరోపణలకు సంబంధించి విచారణలో వాస్తవాలు బయటపడితేనే అసలు విషయం స్ప ష్టమవుతుంది. ఇక తెలంగాణలో నెలకొంటున్న కరువు పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కవిత తీవ్రంగా విమర్శించారు. ఎల్ నినో ప్రభా వంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని, రైతులు ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని కరువు పరిస్థి తులు, రైతుల సమస్యలను ప్రస్తావించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. కేంద్రం నుంచి సహాయం కోరాల్సిన ముఖ్యమంత్రి ఆ అంశాన్ని పక్కనపెట్టారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లు గురించి కూడా ప్రధానితో మాట్లాడకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రజా సమ స్యల కంటే కాంట్రాక్టులు, కమిషన్లపైనే చర్చలు జరిగాయని ఆమె విమర్శించారు. అంతేకాకుం డా కరువు మండలాలను వెంటనే ప్రకటించాల ని డిమాండ్ చేశారు. రైతులను పంటలు వేయ వద్దని సూచిస్తున్న ప్రభుత్వం, అలా పంటలు వేయకుండా ఉంటే వారికి ఎలాంటి పరిహారం ఇస్తుందో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున పరిహారం చె ల్లించాలని డిమాండ్ చేయడం ద్వారా రైతుల సమస్యను ప్రధాన రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాబోయే రోజుల్లో కీలకం కానున్నాయి. విద్య, నిరుద్యోగ సమస్యలపైనా కవిత తన రాజకీయ కార్యాచరణను ప్రకటించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, కనీసం జాబ్ క్యా లెండర్ కూడా ప్రకటించలేదని ఆమె విమర్శించా రు. ముఖ్యంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్‌కు తగిన సమాధానం చెప్పాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు కూడా ప్రభుత్వా న్ని నిలదీయడంలో విఫలమవుతున్నాయని ఆరో పించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేనను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. తమ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అం దించడమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ హామీలు కేవలం రాజకీయ ప్రకటనలుగా మిగిలిపోకుండా వాటిని అమలు చేసే కార్యాచర ణను ప్రజలకు వివరించగలిగితేనే పార్టీకి విశ్వ సనీయత పెరిగే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉంటే ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా కవిత తప్పుబట్టారు. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాలంటే సంబంధిత వర్గాలతో చర్చించి నిర్ణయాలు తీసు కోవాలని, ఏకపక్షంగా ముందుకు వెళ్లడం సరైన పద్ధతి కాదన్నది ఆమె అభిప్రాయం. ఈ అంశంపై మంగళవారం తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ప్ర కటించారు. విద్యావేత్తలు, సంబంధిత వర్గాల అభి ప్రాయాలను చర్చలోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వ నిర్ణయంపై ఒత్తిడి పెంచాలన్నది పార్టీ ఆలోచనగా కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే కవిత తాజా పర్యటనలో చేసిన ప్రకటనలు మూడు ప్రధాన రాజకీయ అంశాల చుట్టూ తిరుగుతు న్నాయి. ఒకవైపు భైరవ యాత్రతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తరణ, మరోవైపు హరీష్ రావుపై అవినీతి ఆరోపణలతో రాజకీయ పోరాటం, ఇంకోవైపు కరువు, నిరుద్యోగం, విద్యా సమస్యలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం కనిపిస్తున్నాయి. అయితే ప్రకటన లు చేయడం ఒక ఎత్తయితే, వాటిని ప్రజా ఉద్య మాలుగా మార్చడం మరో ఎత్తు. భైరవ యాత్ర ద్వారా కవిత ఎంతమేరకు ప్రజల మద్దతు కూడ గడతారు, తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఎంత బలమైన స్థానం సంపాదించుకుంటారు అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌కు కోట్లాది ఆస్తులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



Government of Telangana
Anti-Corruption Bureau

Press Note No. 175 Date: 16.11.2026

Case of Disproportionate Assets registered against Town Planning Officer, O/o The Municipal Commissioner, Moinabad Municipality, Rangareddy District

A case of Disproportionate Assets to the known sources of income was registered by City Range-2 against Smt. Gundu Vani, Town Planning Officer, O/o The Municipal Commissioner, Moinabad Municipality, Rangareddy District as she has acquired assets by indulging in corrupt practices and dubious means during her service. As this is an offence punishable under Section 13(1)(b) r/w 13(2) of the Prevention of Corruption Act, 1988 (as amended in 2018), preliminary searches were conducted on 16.11.2026 at 8 places including her house, office, and other places belonging to his relatives, associates, and benamidars.

During the searches, several documents relating to immovable properties were found, (1) **Two open plots**, one admeasuring 283.11 Sq.yds, situated at Jadcherla, Mahabubnagar District, and another admeasuring 424 Sq. Yds, situated at Palakurthy, Jangaon District, with total value of Rs. 87,67,000/-; (2) **One residential flat** situated at Attapur, Ranga Reddy District, valued at Rs. 63,00,000/- (3) **One residential building (G+2 floors)** situated at Attapur, Ranga Reddy District, valued at approximately Rs. 2,45,00,000/-; and (4) **Agricultural lands** admeasuring total extent of Ac. 1.10 (one acre and ten guntas), situated at Kollkonda Mandal, Mahabubnagar District, valued at Rs. 29,70,000/-. **The market value of the above properties is expected to be much higher than the official value.**

Furthermore, the following movable assets and investments were also found: (5) Net cash of Rs. 5,47,500/-; (6) Investment in Tulja Bhavani wines, Mahabubnagar amounting to Rs. 50,00,000/-; (7) Investment in shares amounting to Rs. 1,30,00,000/-; (8) Bank balances amounting to Rs. 7,97,238/-; (9) Gold ornaments weighing approximately 175.1 grams and valued at Rs. 2,54,000/-; (10) Vehicles, comprising two four-wheelers (Mahindra XUV700 and Hyundai Creta) valued at Rs. 48,00,000/- and two two-wheelers valued at Rs. 2,00,000/-; Total Rs. 50,00,000/-; (11) Household articles valued at Rs. 5,10,000/-.

తెలంగాణలో అవినీతి అధికారుల వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మొయినా బాద్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గుండు వాణి ఆస్తుల వ్య వహారం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆదాయా నికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాల్లో భారీగా ఆస్తులు బయటపడటం కలకలం రేపుతోంది. సాధారణ ప్రభు త్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి వద్ద కోట్ల రూపాయల విలువైన ఆస్తులు, పెట్టుబడులు, షేర్లు బయటపడటం ఇప్పుడు అనేక ప్రశ్నలకు తావి స్తోంది. అక్రమ మార్గాల్లో ఆదాయం సంపాదించి, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించామని ఏసీబీ అధికా రులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గుండు వాణిపై కేసు నమోదు చేసి, ఆమె ఆస్తుల మూలాలను వెలికి తీసే దిశగా దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం ఉదయం నుంచి మొదలైన ఈ తనిఖీలు ఒకటి రెండు ప్రాంతాలకే పరిమితం కాలేదు. ఆమె నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, సన్నిహితులు, బినామీలకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాం తాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించడం ఈ కేసు తీవ్రతను తెలియజేస్తోంది. ఈ తనిఖీల్లో మొదటగా స్థిరాస్తుల రూపంలో భారీగా సంపద బయటపడిం ది. రెండు ఓపెన్ ప్లాట్లు, అత్తాపూర్‌లో ఒక ఇల్లు, మరో జీ ప్లస్ టూ భవనం, మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ భూములను అధికారులు గుర్తించారు. వీటన్నింటి అధికారిక విలువనే సుమారు రూ.4.25 కోట్లుగా ఏసీబీ అంచనా వేసింది. అయితే ఇక్కడ గమ నించాల్సిన విషయం ఏమిటంటే, ప్రభుత్వ రికార్డుల్లో కనిపించే విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు మధ్య భారీ వ్యత్యాసం ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూములు, ఇళ్ల ధరలు ఎక్కువగా ఉండటంతో ఈ ఆస్తుల మార్కెట్ విలువ మరింత పెరిగే అవకాశముందని అధికారు లు భావిస్తున్నారు. అంటే ప్రస్తుతం బయటపడిన రూ.4.25 కోట్ల విలువ అనేది మొత్తం ఆస్తుల అసలు విలువకు పూర్తి ప్రతిబింబం కాకపోవచ్చు. స్థిరాస్తుల కొనుగోలుకు ఉపయోగించిన డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఏయే సమయాల్లో ఈ ఆస్తులు కొనుగోలు చేశారు? వాటిని సొంత పేర్లతోనే కాకుండా ఇతరుల పేర్లపై కూడా కొనుగోలు చేశారా? అనే అంశాలపై దర్యాప్తు కీలకంగా మారనుంది. ఇక స్థిరాస్తులతో పాటు బయటపడిన చరాస్తులు, ఆర్థిక పెట్టుబడులు ఈ వ్యవహారాన్ని మరింత ఆసక్తికరంగా మార్చాయి. ఏసీబీ అధికారులు గుర్తించిన వివరాల ప్రకారం రూ.5.47 లక్షల నగదు, సుమారు రూ.50 లక్షల విలువైన పెట్టుబడులు, ఏకంగా రూ.1.30 కోట్ల విలువైన షేర్లు ఉన్నాయి. అంతేకాకుండా బ్యాంకు ఖాతాల్లో రూ.7.97 లక్షల నిల్వలను గుర్తించారు. 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కార్లు, రెండు బైకులు, ఇతర విలువైన వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ వివరాల న్నింటినీ కలిపి చూస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి సంపాదన, ఖర్చులు, పెట్టుబడుల మధ్య ఉన్న సంబంధాన్ని పరిశీ లించాల్సిన అవసరం స్పష్టమవుతోంది. ముఖ్యంగా షేర్లలో రూ.1.30 కోట్ల పెట్టుబడులు ఉండటం ఈ కేసులో ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అంశం. ఈ పెట్టుబడులు ఎప్పుడు పెట్టారు? వాటికి ఉపయోగిం చిన నిధులు ఏ ఆదాయ మార్గాల నుంచి వచ్చాయి? బ్యాంకు లావాదేవీల ద్వారా వాటి మూలాలను గు ర్తించగలరా? అనే కోణాల్లో అధికారులు పరిశీలన చేపట్టే అవకాశం ఉంది. కేవలం ఆస్తుల జాబితాను తయారు చేయడం మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలను విశ్లేషించడం ఈ దర్యాప్తు లో కీలకంగా మారనుంది. ఇలా బయటపడిన స్థిర, చరాస్తులన్నింటినీ కలిపి ఏసీబీ అధికారులు గుండు వాణి మొత్తం ఆస్తుల విలువను సుమారు రూ.6.76 కోట్లుగా అంచనా వేశారు. ఈ లెక్కల్లో అధికారిక విలువలనే ప్రాతిపదికగా తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ ధరల ప్రకారం ఈ ఆస్తుల విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని అధికారులు పే ర్కొనడం ఈ కేసులో మరో కీలక పరిణామం. అయితే ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఆస్తుల విలువ కోట్లలో ఉన్నంత మాత్రాన అవన్నీ అక్ర మంగా సంపాదించినవేనని తుది నిర్ధారణకి రాలేం. ఒక ప్రభుత్వ ఉద్యోగికి చట్టబద్ధమైన ఇతర ఆదాయ వనరులు, కుటుంబ ఆస్తులు, వారసత్వంగా వచ్చిన సంపద ఉన్నాయా లేదా అనే అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. ఆమె ఉద్యోగంలో చేరిన ప్పటి నుంచి పొందిన జీతభత్యాలు, ఇతర చట్టబద్ధ మైన ఆదాయాలు, చేసిన ఖర్చులు, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తులు, పెట్టుబడులు అన్నింటినీ పోల్చి చూడాల్సి ఉంటుంది. చట్టబద్ధమైన ఆదాయంతో పోలిస్తే గుర్తించిన ఆస్తులు ఎంత మేరకు అధికంగా ఉన్నాయన్నది నిర్ధారించిన తర్వాతే అక్రమ ఆస్తుల ఆరోపణలపై స్పష్టత వస్తుంది. అందుకే ఈ కేసులో ఆర్థిక లావాదేవీల పరిశీలన, ఆస్తుల కొనుగోలు పత్రాలు, బ్యాంకు రికార్డులు కీలక ఆధారాలుగా మారనున్నాయి. మొత్తంగా గుండు వాణి వ్యవహారం కేవలం ఒక ప్రభుత్వ అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు జరిగాయనే వార్తకే పరిమితం కావడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయానికి, వారు కూడబెట్టే ఆస్తులకు మధ్య ఉన్న సంబంధంపై మరోసారి చర్చకు దారి తీస్తోంది. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం అనేది భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్లు, భూముల వినియోగం వంటి కీలక అంశాలతో ముడిపడి ఉంటుంది. ఇలాంటి విభాగాల్లో పనిచేసే అధికారుల ఆర్థిక లావాదేవీలపై పారదర్శకత ఉండటం ఎంతో అవసరం. అయితే గుండు వాణిపై వచ్చిన ఆరోపణలు, సోదాల్లో బయటపడిన ఆస్తులపై తుది నిర్ధారణ దర్యా ప్తు, న్యాయ ప్రక్రియ ద్వారానే జరగాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆమె ఆస్తులపై ఏసీబీ మరింత లోతుగా పరిశీలన కొనసాగిస్తోంది. ఈ కేసును హైదరాబా ద్‌లోని ప్రత్యేక న్యాయస్థానంలో ప్రవేశ పెట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో ఆస్తుల మూలాలు, బినామీ లావాదేవీలు, పెట్టుబడుల వెనుక ఉన్న అసలు వివరాలు బయటపడతాయా అన్నది కీలకంగా మారింది. కోట్ల రూపాయల ఆస్తుల వ్యవ హారంలో ఏసీబీ దర్యాప్తు ఎలాంటి మలుపులు తీసు కుంటుందో చూడాలి.

వ్యర్థాల పొగ కమ్మేస్తున్న పట్టించుకోరా.?

- **ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న గ్రామపంచాయతీ అధికారులు**
- **సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**

భద్రాచలం, విశాలభారతి: దేశ నలుమూలల నుండి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు చట్ట దిగువ ముదిరాజ్ వీధి తదితర ప్రాంతం స్థానిక ప్ర జలకు అత్యంత ప్రమాదకరంగా తయారవుతున్న వ్యర్థాల పొగ నివారించడంలో గ్రామపంచాయతీ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి ఆరోపించారు. సోమవారం కరకట్ట ప్రాంతంలో శీతాకాలం ఊటీని తలపించే విధంగా కమ్ముకున్న పొగ నీ మూసి ఆహ్లాదకర వాతావరణము అనుకుంటే పొరపాటేనని డంపింగ్ యార్డ్ వల్ల సంభవించే వ్య ర్థాల పొగ తో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోయే పరిస్థితి ఏర్పడుతుందని నర్సారెడ్డి తీవ్రంగా ధ్వజమె త్తారు. కరకట్ట నుండి రామాలయ గోపురం వరకు కమ్ముకున్న పొగతో ఇటు భక్తులు స్థానిక ప్రజలు ఊపిరాడక శ్వాస కోస సంబంధిత సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికే వాతావరణంలో వస్తున్న మార్పులతో కాలుష్యం పె రిగిపోతుంటే అధికారుల చేస్తున్న తప్పిదాలు భద్రాచ లాని వాయి కాలుష్యంలో ఢిల్లీతో పోటీపడే విధంగా చేస్తున్నాయని అన్నారు. రామయ్య కు అర్చకులు ధూప ద్వీపాలు సమర్పిస్తుంటే పంచాయతీ అధికా రులు చెత్త తో కూడిన పొగను ప్రజలకు భక్తులకు కానుకగా ఇస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. లక్షల రూపాయలు వెచ్చించి సుందరయ్య నగర్ లో డంపింగ్ యార్డ్ నిర్మించామని గొప్పలు చె ప్పుకునే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతిరోజు పవిత్ర గోదావరి నది తీరాన చెత్త ఎందుకేస్తున్నారో ఎందుకు తగలబెడుతున్నారో సమాధానం చెప్పాల ని ఆయన డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భారీ ఊరట

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం ఒక కీలకమైన శుభవార్త అందించింది. ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్న లక్షలాది మంది పేదలకు ఇప్పుడు పెద్ద ఊరట కల గబోతోంది. గతంలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల ద్వారా ఇళ్లు పొందిన లబ్ధిదారులకు తనఖాలో పెట్టిన ఒరిజినల్ ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ గృహకల్ప, వాంబే పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇది ఎంతో కీలకమైన పరిణామం. సొంత ఇల్లు ఉన్నప్పటికీ దానికి సంబం ధించిన అసలు పత్రాలు చేతిలో లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కొత్త ఆశలు కల్పిస్తోంది. కేవలం ఒక పరిపా లనా నిర్ణయంగా కాకుండా, లక్షలాది కుటుంబాల ఆస్తి హక్కులకు సంబంధించిన సమస్యకు పరిష్కార దిశగా దీనిని చూడాల్సి ఉంటుంది. వాస్తవానికి 2014కు ముందు అమలైన వివిధ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసే సమయంలో రుణాలు, ఇతర ఆర్థిక ప్రక్రియల్లో భాగంగా వారి ఒరిజినల్ పట్టాలు, పొజిషన్ సర్టిఫికె ట్లను గృహ నిర్మాణ శాఖ అధికారులు తనఖా కింద తీసుకున్నారు. రుణాలకు స

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, గృహాలు కల్పించాలి

- రావి నారాయణరెడ్డి కాలనీలో మౌలిక వసతులు మెరుగుపర్చాలి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి సీపీఐ నేతల వినతి



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : రావి నారాయణరెడ్డి కాలనీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ టవర్స్ పథకాల ద్వారా గృహ వసతి కల్పించాలని సీపీఐ నాయకులు కోరారు. అలాగే కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా న్యాయం చేయడంతో పాటు, కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆండోజు రవీంద్ర చారి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, మండల కార్యవర్గ సభ్యులు పేరాల గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో వృద్ధురాలు మృతి

చౌటుప్పల్, విశాలభారతి: చౌటుప్పల్ మండలంలోని అమ్మనాన్న ఆనంద ఆశ్రమంలో గత 16నెలలుగా నివసిస్తున్న మల్లమ్మ (70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ, సోమవారం ఉదయం సుమారు 11:00 గంటలకు మృతి చెందింది. సదరు వృద్ధురాలిని గతంలో కరీంనగర్‌లోని శక్తి సదన్ సంస్థ వారు రక్షించి, తదుపరి సంరక్షణ నిమిత్తం అమ్మ నాన్న ఆనంద ఆశ్రమానికి తరలించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెకు ఆశ్రమ నిర్వాహకులు అవసరమైన సంరక్షణ అందించినప్పటికీ, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి సంబంధించిన కుటుంబ సభ్యులు లేదా బంధువుల వివరాలు తెలియకపోవడంతో, ఆశ్రమ వైస్ ప్రెసిడెంట్ సారిపల్లి గణేష్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చౌటుప్పల్ పోలీసులు చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపట్టి, మృతదేహానికి సంబంధించిన అంత్యక్రియల ఏర్పాట్ల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఆర్టీఐ చట్టం పటిష్ట అమలుకు ఢిల్లీ బాట!

చలో ఢిల్లీ జాతీయ మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ సమాచార కమిషనర్లు

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : సమాచార హక్కు చట్టం (RTI Act-2005) సమర్థవంతమైన అమలు, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ జాతీయ మహా ధర్నాకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్లు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస రావు, దేశాల భూపాల్, మొహసినా పర్వీన్ తమ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య పౌరుడికి ప్రభుత్వ పాలనలో పారదర్శకతను కోరే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ఈ చట్టం సమర్థవంతంగా అమలైనప్పుడే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆర్టీఐ చట్టం అమలులో ఎదురవుతున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, సమాచార హక్కు చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేయడమే జాతీయ మహా ధర్నా ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథన్ కట్టికోల, రాష్ట్ర మహిళా కార్యదర్శి లక్ష్మి అన్నపూర్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు సాయం మహేష్‌కుమార్, నాగరాజు రావు, హరికృష్ణ, శిరీష, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, కంటోన్మెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తోట సురేష్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ జర్నలిస్ట్‌లకు ఫించన్ సౌకర్యం కల్పించాలి

- వర్కింగ్ జర్నలిస్ట్ ల డిమాండ్స్ ను వెంటనే నెరవేర్చాలి



విశాలభారతి, గూడూరు: మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ అనీల్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన పలువురు సీనియర్ జర్నలిస్ట్ లు.. జర్నలిస్ట్ ల న్యాయమైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.., తమ సమస్యను పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని అడిషనల్ కలెక్టర్ అనీల్ కుమార్ ను కోరిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్., పలువురు సీనియర్ జర్నలిస్ట్ లు..* ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లాప్రధానకార్యదర్శి రంగాచౌదరి., జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు.,దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్.,జిల్లానాయకులు, జర్నలిస్ట్ లు చందా శ్రీనివాస్, జ్ఞానేందర్, శ్రీనివాస్, మల్లేష్, నర్సింహారావు, యశ్వంత్.,మహేష్, యాకయ్య, కిరణ్, థామస్, శ్రీకాంత్, రాహుల్., కీర్తన్, వెంకటేష్, శ్రీధర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.`

సదర్ యాదవుల ఆత్మీయ సమాగమంలో శ్రీపాల్ యాదవ్ సందడి



దేవరుప్పుల విశాలభారతి : హైదరాబాద్ నగరంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాల నేపథ్యంలో యాదవ మిత్రులతో ఆత్మీయ కలయిక సందడిగా సాగింది. జగద్గిరిగుట్టకు చెందిన శేఖర్ యాదవ్ ఆహ్వానం మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర యువజన నాయకుడు నీలారపు శ్రీపాల్ యాదవ్ యాదవ మిత్రులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, పరస్పర అభిప్రాయాలను పంచుకున్నారు. స్నేహం, అనుబంధం, ఆత్మీయతలకు అద్దం పట్టేలా సాగిన ఈ కలయికలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. సదర్ ఉత్సవాలు యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను చాటిచెప్పే వేదుకలుగా నిలుస్తుండగా, ఇలాంటి ఆత్మీయ సమాగమాలు మిత్రుల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. యాదవ మిత్రులతో శ్రీపాల్ యాదవ్ ఆత్మీయంగా గడపడం ఈ కలయికకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరస్పర ప్రేమాభిమానాలు, స్నేహసంబంధాలతో సాగిన ఈ సమాగమం మిత్రుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఎక్స్ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ రాష్ట్ర యాదవ నాయకులు యాదవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



దేవరుప్పుల విశాల భారతి: దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఉడుత మల్లయ్య కుమార్తె సారీ ఫంక్షన్ కార్యక్రమానికి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి బంచరాయితండలో భవన నిర్మాణానికి శ్రీకారం

- గ్రామైక్య సంఘానికి సొంత భవనం
- మహిళల అభ్యున్నతికి మరో అడుగు
- స్థలదాతగా నిలిచి భూమిపూజలో పాల్గొన్న సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్య నాయక్

కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్



గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు, సంఘటిత శక్తి బలోపేతానికి బంచరాయితండలో కీలక ముందడుగు పడింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల నిర్వహణ కోసం నిర్మించనున్న గ్రామైక్య సంఘం (వీవో) భవనానికి భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. స్థలదాత, గ్రామ సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్య నాయక్, భుక్య కల్పన చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా సామాజికంగా, రాజకీయంగా సముచిత స్థానం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తోందని తెలిపారు. మహిళల జీవితాల్లో ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇన్సూరెన్స్ పథకాలు, వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు వంటి పథకాలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పిస్తున్నారని వివరించారు.

సంఘాల కార్యకలాపాలకు శాశ్వత చిరునామా

గ్రామైక్య సంఘ భవనం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలకు, రికార్డులు, పొదుపు పుస్తకాల నిర్వహణకు, సభ్యులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, మహిళా సాధికారత, సంఘాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించేందుకు ఈ భవనం దోహదపడుతుందని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి రావడం గ్రామీణ మహిళల ఐక్యతకు, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే పరిణామంగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో ఏపీవో దుర్గారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉష, వార్డు సభ్యులు, తండా పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దషాపూర్‌లో విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం

- రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాపై అవగాహన

రాజేంద్రనగర్, విశాల భారతి :



రంగారెడ్డి జిల్లా పెద్దషాపూర్ గ్రామంలోని బ్రిలియంట్ హైస్కూల్‌లో పెద్దషాపూర్ పోలీసులు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల నివారణ, మానవ అక్రమ రవాణా నిరోధం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రహదారులపై ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటాయని, వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. మానవ అక్రమ రవాణా లక్షణాలను గుర్తించడం, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు అప్రమత్తంగా వ్యవహరించడం, బాధితుల రక్షణకు సహకరించడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు వ్యక్తిగత భద్రతతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు లేదా అనుమానాస్పద సంఘటనలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు, విద్యార్థులు పోలీసులతో సహకరించినప్పుడే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, వ్యక్తిగత భద్రత, చట్టాల పట్ల అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశారు.

ఐటీడీఏ అధికారులపై తుడుందెబ్బ, ఆదివాసీ నాయకుల ఆగ్రహం

విశాలభారతి, కొత్తగూడ:

కొత్తగూడ (మహబూబాబాద్ జిల్లా): భగవాన్ బిర్సా ముండా గారి 151వ జయంతిని పురస్కరించుకుని కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 'జన జాతీయ గౌరవ దివస్' వేడుకల్లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుసేన్ నాయక్ గారు పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమానికి ITDA ఏటూర్ నాగారం పీవో గారు పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులను,ప్రజలను విస్మరించారు అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించి ఆదివాసీ ప్రజా సంఘాలకు ఆదివాసీ ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా ఐటీడీఏ పీవో గారు అధికారులు తమను అవమానపరిచారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ), ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ లాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని అధికారులను డిమాండ్ చేశారు.బిర్సా ముండా అంటే ప్రపంచ ఆదివాసీ ఉద్యమ నాయకుడు బ్రిటీష్ పాలనను గడ గడ లాడించి ఆదివాసీ ప్రజల స్వేచ్ఛ స్వతంత్ర కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన గొప్ప వీరుడు ఆ మహా వీరుని జయంతి వేడుకలు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అధికారులకు సూచించినపట్టికి ఆదివాసి ప్రజలకు స్థానిక ఆదివాసీ సంఘాల నాయకులకు సమాచార ఈయకపోవడం అధికారులు తప్పిదమని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా ఒక గొప్ప ఆదివాసీ పోరాట యోధుడని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆదివాసీల అస్తిత్వం, హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా తుడుందెబ్బ మరియు ఇతర ఆదివాసీ సంఘాల నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆదివాసీ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాయకులను ఐటీడీఏ అధికారులు గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిర్సా ముండా జయంతి వంటి వేడుకలు



ఆదివాసీల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాలని వారు పేర్కొన్నారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడే సంఘాలకు, నాయకులకు తగిన గౌరవం కల్పించాలని, ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ ఘటనపై వెంటనే తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రివర్యులు & గిరిజన శాఖ కమిషనర్ విచారణ జరిపించి ఏటూరునాగారం ఐటీడీఏ పీవో, మహబూబాబాద్ డీడీ గార్ల పై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు కుంజ నర్సింగ రావు, పూనేం సందీప్ కుమార్, సిద్దబోయిన భాస్కర్, మల్లెల సారయ్య, సిద్దబోయిన కిషోర్, సొలం సంతోష్ పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ ప్రారంభం

దేవరుప్పుల విశాల భారతి: మండలం సింగరాజుపల్లి గ్రామంలో కొమ్ము రాములు నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌ను గ్రామ సర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందరరామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు శుభకార్యాలు, ఇతర వేడుకలు నిర్వహించుకునేందుకు ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్, సీనియర్ నాయకులు బసవ మల్లేష్ గౌడ్, కాంటెస్ట్ సర్పంచి కత్తుల సోమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పల్లెర్ల నవీన్, కొల్లూరి సోమన్న, సుడిగెల హనుమంతు, జటంగి వీరన్న, పెద్దమడూర్ సర్పంచ్ పానుగంటి గిరి,చిన్నమడూర్ సర్పంచ్ మైదాన్ జోగేశ్వర్, జోక్ సోమనర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ దాస్



మల్లేష్, రచ్చ ఎల్లప్ప, సింగరాజుపల్లి ఉప సర్పంచ్ జోగు అనిల్,గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ, మేకపోతుల రవి, మేడ రాజు, వడ్లకొండ పద్మయ్య, మేడరాజు, మేడ సోమరాజు, యువ నాయకులు గడ్డం రాజు, నవీన్ నాయక్, రాపాక రోషాలు, వడ్లకొండ శ్రీకాంత్, కూతాటి నరసింహ, కొమ్ము దుర్గయ్య, రామచంద్రు, సత్తయ్య, నాగయ్య, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామరాజుపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం





దేవరుప్పుల విశాలభారతి: మండలం రామరాజుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీఆర్ఆర్, ఎస్సీ సబ్‌ప్లాన్ గ్రామ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బోయిని మహేందర్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి రామరాజుపల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి పి కృష్ణ, గ్రామ వార్డు సభ్యులు కొప్పుల ఉప్పలయ్య, దాసగాని నరసయ్య, మాజీ సర్పంచ్ కళ్లపు మల్లయ్య, దాసగాని తుకారాం, మాదారపు యాదగిరి, కృష్ణ, రాజు, రవి, ముత్తయ్య, సోమయ్య, సత్తయ్య, మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

గూడూరులో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పర్యటన



విశాల భారతి, గూడూరు : రేపు అనగా 17/11/2026 మంగళవారం రోజున 11:00గంటలకు గూడూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టూ ఉన్న గౌరవనీయులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు దా మురళి నాయక్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్ గూడూరు మండల కేంద్రం లో గూడూరు నుండి గుండెంగా గూడూరు నుండి కేసముద్రం హైలెవెల్ బ్రిడ్జి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమము అనంతరం ఎర్రగుంట గ్రామ పంచాయతీలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ అభివృద్ధి పనుల పరిశీలనకు విచ్చేయుచున్న సందర్భంగా మండలంలోని జిల్లా నాయకులు అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు మండల నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు అన్ని అనుబంధ సంఘాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావలసిందిగా తెలియజేస్తున్నాం

అర్హులైన మహిళలకు చేయూత భరోసా

- పెన్షన్ పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్



మరిపెడ, విశాలభారతి: గిరిపురం గ్రామానికి చెందిన మహిళా లబ్ధిదారులకు ప్రభుత్వ చేయూత పింఛన్లను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా మహిళలకు పెన్షన్ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలా సైదులు నాయక్, మండల అధ్యక్షులు గుగులోతు రవినాయక్ , మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, మరిపెడ కౌన్సిలర్ గంటల గౌతంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

20 రోజులైనా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించని ప్రభుత్వం

- దళారుల చేతుల్లో రైతులు.. తూకంలో మోసాలు,స్పందించని అధికారులు




చౌటుప్పల్, విశాలభారతి: వరి కోతలు కోసి దాదాపు 20 రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క వడ్ల గింజ కూడా కొనుగోలు చేయలేదని చిన్న కొండూరు గ్రామానికి చెందిన రైతు చీమకంద్ల కిష్టయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు చేసేదేమీ లేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దళారులు గ్రామాలకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తూ తూకంలో తేడాలు చూపిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని వాపోయారు. రైతుల కష్టాలను పట్టించుకోవాల్సిన అధికారులు సైతం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఒక్క చిన్న కొండూరు గ్రామానికే పరిమితం కాలేదని, చౌటుప్పల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ ఇదే దుస్థితి నెలకొందని తెలిపారు. రైతుల సంక్షేమం గురించి, ప్రభుత్వం సాధిస్తున్న విజయాల గురించి గొప్పలు చెప్పుకునే నాయకులు క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా గుర్తించాలని కోరారు. ఇప్పటికైనా నాయకులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, దళారుల తూకం మోసాలకు అడ్డుకట్ట వేసి రైతులకు న్యాయం చేయాలని చీమకంద్ల కిష్టయ్య డిమాండ్ చేశారు.

2,354 మందికి నూతన చేయూత పెన్షన్లు పంపిణీ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి విశాలభారతి: నియోజకవర్గంలోని అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పెన్షన్లను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాలకు చెందిన నూతన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, పేదల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండలానికి 1,114, దేవరుప్పుల మండలానికి 732, కొడకండ్ల మండలానికి 508 చొప్పున మొత్తం మూడు మండలాలకు 2,354 నూతన చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి, ప్రజా ప్రభుత్వానిక

పిగ్లీపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణకు సర్పంచ్ వినతి

- సర్వే నంబర్ 17లోని భూములను ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలి
- కలెక్టర్, ఆర్డీవోకు ప్రజావాణిలో విజ్ఞప్తి

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షించి, ప్రజా ప్రయోజనాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు సైతం వినతిపత్రం సమర్పించి ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

సర్వే నంబర్ 17లో 386 ఎకరాల భూమి

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిగ్లీపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 17లో మొత్తం 386 ఎకరాల 15 గుంటల భూమి ఉందని తెలిపారు.



ఇందులో 75 ఎకరాల భూదాన్ భూమి, 61 ఎకరాల ఖైరాత్ భూమి, 53 ఎకరాల సీలింగ్ ప్రభుత్వ భూములు, మిగిలిన 197 ఎకరాల 15 గుంటల పట్టా భూమి ఉన్నట్లు వినతిపత్రంలో వివరించారు. భూములకు సంబంధించిన సర్వే మ్యాపులు, పహాణీ పత్రాలు, రెవెన్యూ శాఖ గతంలో జారీ చేసిన లేఖలను ఆధారాలుగా సమర్పించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించాలి

సర్వే నంబర్ 17లోని ప్రభుత్వ భూములను సమగ్రంగా సర్వే చేసి, వాటి హద్దులను స్పష్టంగా నిర్ణయించి ప్రభుత్వ భూములుగా గుర్తించాలని కోరారు. భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు తావులేకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరిగితే సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి

గుర్తించిన ప్రభుత్వ భూమిని పర్యాటక అభివృద్ధి కేంద్రం (టూరిజం డెవలప్‌మెంట్) ఏర్పాటు చేయడానికి లేదా ప్రభుత్వ శాఖల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి వినియోగించాలని ప్రతిపాదించారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడి భవిష్యత్తు తరాలకు అందించడం అవసరమని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుర్గం నర్సింహా యాదవ్ మరియు పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



- ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

చౌటుప్పల్, విశాలభారతి: సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు చౌటుప్పల్ పోలీసులు తెలిపారు. విచారణలో మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా ఆందోళన మైసమ్మ దేవాలయం సమీపంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మృతుని వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉండవచ్చని, బోర్‌రెలగూడెం స్టేజి వద్ద చనిపోయి ఉన్నాడని తెలిపారు. గత కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో అనారోగ్య కారణాల వల్ల మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సదరు మృతుని గుర్తుపట్టిన వారు లేదా అతని కుటుంబ సభ్యుల వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వెంటనే చౌటుప్పల్ పీఎస్: 8712662744 పోలీసులకు సమాచారం అందించవలసిందిగా పోలీసులు కోరారు.

హైకోర్టు పోరాటంతో రైతు కుటుంబానికి 5 లక్షల రైతు బీమా



సంస్థాన్ నారాయణపురం,విశాలభారతి: **సంస్థాన్ నారాయణపురం మండలం కొత్త గూడ గ్రామపంచాయతీ** పరిధిలోని గోగులోని బావి గ్రామానికి చెందిన రైతు కళ్లెం జంగారెడ్డి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి రైతు బీమా ఇవ్వాలని వ్యవసాయ శాఖను అడగగా, రైతు బీమా ఎల్ఐసికి చెల్లించలేదని, మ్యాపింగ్ లో పొరపాటు జరిగిందని, సాధ్యం కాదని చెప్పారు. ఈ విషయమై అడ్వకేట్ గుమ్మి రాజ్ కుమార్ రెడ్డి ద్వారా మృతుడి భార్య కళ్లెం మంజుల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు స్పష్టంగా రైతు బీమా చెల్లించాలని జడ్జిమెంట్ ఇచ్చింది. అయినా వ్యవసాయ శాఖ తీర్పును అమలు చేయడానికి ముందుకు రాలేదు. మళ్లీ అడ్వకేట్ గుమ్మి రాజ్ కుమార్ రెడ్డి కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కేసు వేశారు. చివరికి వ్యవసాయ శాఖ, ఎల్ఐసి డిపార్ట్‌మెంట్ జరిగిన పొరపాటును గుర్తించి ఈ నెల 12వ తేదీన కళ్లెం మంజుల అకౌంట్లో 5,00,000/రూపాయలు జమ చేశారు. ఈ సందర్భంగా కళ్లెం మంజులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె నర్సింహారెడ్డి, గూడూరు వెంకటరెడ్డి, సురకంటి జనార్దన్ రెడ్డి, కళ్లెం మంజుల అన్న జాన్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అండగా నిలబడ్డారు. ఈ కేసు వేయడానికి సహకరించిన అందరికీ మంజుల ధన్యవాదాలు తెలిపారు.

క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

- వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



విశాల భారతి, ఎల్బీనగర్: విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆకాంక్షించారు. బస్తీ స్పోర్ట్స్ అకాడమీ, స్పిరిట్స్ స్పోర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌కేడీ నగర్ సురభి గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఓపెన్ స్టేట్ వాలీబాల్, కబడ్డీ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు క్రీడలను తమ జీవితంలో భాగంగా చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఓపెన్ స్టేట్ స్థాయి వాలీబాల్, కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న బస్తీ స్పోర్ట్స్ అకాడమీ, స్పిరిట్స్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేడీ నగర్ కాలనీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, డీపీఎస్ స్కూల్ పీఈటీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుంది
- ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



విశాల భారతి ఇబ్రహీంపట్నం ; తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి సాకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిన సందర్భంగా మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు గ్రామ చౌరస్తా లో పాలాభిషేకం,టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు.ఎన్నో రోజులుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల కోసం పని చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేతల సత్యం, ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల సంపత్ కుమార్, నోముల కృష్ణ, ఓరుగంటి లింగం గౌడ్, సోప్పరి దశరథ,ఆవుల జగన్, నోముల కుమార్, సింగారం సుమన్,నోముల లింగం, బోల్గం జంగయ్య, ఆవుల జలంధర్, యాట రవి, ఉత్తర పల్లి జంగా చారి, యాట నరసింహ,ఓరుగంటి నాగరాజ్, మంధని పరమేష్, నాయకులు,కార్యకర్తలు,యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వాచ్‌మెన్ మృతి

- చికిత్స పొందుతూ మృతి.. కేసు నమోదు చేసిన నాగోల్ పోలీసులు

విశాల భారతి, ఎల్ బి నగర్: గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన వాచ్‌మెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. తట్టిఅన్నారం రాఘవేంద్ర కాలనీకి చెందిన గట్టిగుండ్ల లెవిన్ (32) తండ్రి గట్టిగుండ్ల సైదులు (60) వృత్తిరీత్యా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. నాగోల్‌లోని జివిఆర్ కాలనీలో నివాసముంటున్న సైదులు ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి సుమారు 12:45 గంటల సమయంలో తన హోండా షైన్ ఎస్పీ మోటార్ సైకిల్‌పై బండ్లగూడ బస్ డిపో రోడ్డు మీదుగా జివిఆర్ కాలనీ వైపు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన రోడ్డుపై పడిపోవడంతో కుడి కంటికి తీవ్ర గాయమై, ఎడమ కాలుకు ఫ్రాక్చర్ అయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా సైదులును గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు ఉదయం 11:56 గంటలకు మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు గట్టిగుండ్ల లెవిన్ నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం ఆచూకీ కోసం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

తట్టిఅన్నారంలో 43 ఏళ్ల వ్యక్తి మృతి

- పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోగా.. చికిత్స పొందుతూ మృతి

విశాల భారతి, ఎల్ బి నగర్: తట్టిఅన్నారం ప్రాంతంలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న 43 ఏళ్ల వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంసీహెచ్ కాలనీకి చెందిన గుండగోని సైదులు (50) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. ఆయన తమ్ముడు గుండగోని జానకిరాములు (43) కూడా ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ చైతన్యపురిలోని సత్యనగర్‌లో నివాసముంటున్నారు. జానకిరాములు కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు Cr.No.1304/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో నవంబర్ 11వ తేదీ ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో తట్టిఅన్నారం ప్రాంతంలో జానకిరాములు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్లు సమాచారం అందింది. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మరో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నవంబర్ 15వ తేదీ ఉదయం 8:10 గంటలకు మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు గుండగోని సైదులు నవంబర్ 16వ తేదీన నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు Cr.No.717/2026 U/s 194 BNSS కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా తేజావత్ వినోద్ కుమార్ ఎంపిక



బూర్గంపాడు/ విశారభారతి :

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే - రిజిస్ట్రేషన్ నెం. హెచ్ 143) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తేజావత్ వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ నియమించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్‌సీఆర్ఓ) గోర్ల బుచ్చన్న, ఈ నెల 15న అధికారిక ఎన్నికల ప్రకటన విడుదల చేశారు. ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల జాబితాలో వినోద్ కుమార్ పేరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన తేజావత్ వినోద్ కుమార్ ప్రస్తుతం 99టీవీ సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. అలాగే టిటిడబ్ల్యూజేఏ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీగా కొనసాగుతున్నారు.జిల్లాలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా తేజావత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నియామకానికి కృషి చేసిన టియుడబ్ల్యూజే (హెచ్ 143) వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌కు, టిటిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు మాలోతు తిరుపతి నాయక్‌కు, భూక్య రవి నాయక్ కి టీయూడబ్ల్యూజే హెచ్ 143 భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావుకి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వినోద్ నాయక్ నియామకంపై జిల్లా జర్నలిస్టులు, సహచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

దివ్యాంగ మహిళపై సామూహిక అత్యాచారం.. ఇద్దరి అరెస్ట్

- కేసు నమోదు చేసిన వెంటనే నిందితులను పట్టుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు





విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :

మాటలు వినలేని, మాట్లాడలేని దివ్యాంగ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఇద్దరు నిందితులను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై బాధితురాలి నుంచి అందిన ఫిర్యాదు మేరకు ఈ నెల 16న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సిహెచ్ రాజు తెలిపారు. కేసు నమోదు చేసిన వెంటనే దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులుగా గుర్తించిన కొత్తగూడెంకు చెందిన సయ్యద్ జావేద్ (37), బాటసింగారానికి చెందిన అర్పుల వెంకటేష్ (30)లను అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి: గోరటి వెంకటేశం





విశాల భారతి ఇబ్రహీంపట్నం

ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని గోరటి వెంకటేశం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. యాచారం మండలం నంది వనపర్తి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు గత వారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సందర్భంగా గుర్తు చేస్తూ ప్రభుత్వం అధికారులకు రోడ్డు ప్రమాదాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోరేటి వెంకటేశం మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై కనీస రహదారి భద్రతా సదుపాయాలు లేకపోవడంతో వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డు మొత్తం చీకటిగా ఉంటోందని, వీధి దీపాలు లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా స్పీడ్ బ్రేకర్లు, వేగ పరిమితులు, పదునైన మలుపులు, దిశలను సూచించే హెచ్చరిక బోర్డులు చాలా చోట్ల కనిపించడం లేదన్నారు. ఉన్న బోర్డులు సైతం చెట్ల చాటున ఉండటంతో వాహనదారులకు అవి కనిపించడం లేదని తెలిపారు. దీంతో వాహనాల వేగాన్ని నియంత్రించలేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోపించారు.వెంటనే స్పందించాలి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో చీకటి ప్రాంతాలను గుర్తించి తగినన్ని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పాడైన హెచ్చరిక బోర్డులకు మరమ్మతులు చేసి, అవసరమైన చోట కొత్త బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. చెట్ల చాటున ఉన్న సూచిక బోర్డులు వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ మార్గంలో ఇటీవల జరిగిన ప్రమాదాల వివరాలను వెల్లడించడం తోపాటు, ప్రమాదాలకు ప్రధాన కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్‌ను కోరారు. సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

నేడు పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరు



చౌటుప్పల్,విశాల భారతి: మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ, నారాయణపూర్ మండలాలలో చేయూత పథకంలో భాగంగా పింఛన్ కి ఎంపికైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నేడే జరగనున్నదని 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేస్తారని పేర్కొన్నారు. వేదిక బాలాజీ గార్డెన్స్, గుడిమల్కాపురం నేడు ఉదయం 11:00 గంటలకు జరుగుతుంది. పింఛన్ కు ఎంపికైన లబ్ధిదారులందరూ తప్పకుండా హాజరై పత్రాలను తీసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ కోరారు.

రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా?

- రైతుబంధు పెండింగ్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలి: చిన్నం బాలరాజు



చౌటుప్పల్,విశాలభారతి: తెలంగాణకు అంతర్జాతీయ సదస్సులు అవసరమే కానీ, రైతుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని తెలంగాణ ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు చిన్నం బాలరాజు కురుమ ప్రశ్నించారు. రైతుబంధు పెండింగ్ వాయిదాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. వేదికలపై ప్రసంగాలు కాదు, పొలాల్లో పరిష్కారాలు కావాలని ఆయన అన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరి పంటలకు నీరు లేక, పెట్టుబడికి డబ్బులు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ రైతుబంధు విడుదల చేయాలని, రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని చిన్నం బాలరాజు డిమాండ్ చేశారు.

విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన

- సెయింట్ మేరీస్ కళాశాలలో కార్యక్రమం నిర్వహించిన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 16న సెయింట్ మేరీస్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రాజు, ఎస్ఐ జె. వెంకట్ రెడ్డి, డబ్ల్యూఎస్ఐ పి. ప్రియాంకతో పాటు ఇతర పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీకి చెందిన క్లినికల్ సైకాలజిస్ట్ ధనావత్ అనిల్ కుమార్, స్పీచ్ థెరపిస్ట్ శివ దీక్షిత్ రివీటి కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

రూ.3 కోట్లతో నిర్మించిన పార్కు ప్రారంభం

- పదేళ్ల నిరీక్షణకు తెర.. ప్రజలకు అందుబాటులోకి సుందరమైన పార్కు





విశాల భారతి, ఎల్బీనగర్: ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్ 1, విశ్వేశ్వరయ్య కాలనీల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన సుందరమైన పార్కును ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పార్కు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. సుమారు పదేళ్ల క్రితమే ఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, కొందరు వ్యక్తులు ఈ స్థలంలో పార్కు నిర్మించకూడదంటూ కోర్టును ఆశ్రయించడంతో పనులు కొంతకాలం నిలిచిపోయాయని తెలిపారు. అయినప్పటికీ ప్రజలకు పార్కును అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో వెనుకడుగు వేయకుండా ముందుకు సాగామని పేర్కొన్నారు. అన్ని న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి, స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా అత్యంత సుందరంగా పార్కును నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి పనులను కొంతకాలం మాత్రమే అడ్డుకోగలరని, చివరకు న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజల అవసరాలే లక్ష్యంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మశ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షులు సత్యం చారి, నాగిరెడ్డి కాలనీవాసులు భూపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, కరుణాకర్, ప్రతాప్, ప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అమర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- **జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



విశాల భారతి ఇబ్రహీంపట్నం ; ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 96 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54, ఇతర శాఖలకు సంబంధించి 42 దరఖాస్తులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

- **కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు**



విశాల భారతి ఇబ్రహీంపట్నం; ఇబ్రహీంపట్నం కేంద్రంలో సోమవారం ఉదయం తప్పిపోయిన బాలుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు చొరవతో తప్పిపోయిన బాలుడిని కొన్ని గంటల్లోనే గుర్తించి తల్లికి అప్పగించారు. ఇబ్రహీంపట్నంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సమీపంలో సోమవారం ఉదయం 7 సంవత్సరాల వయస్సు కలిగిన తివారీ విరాట్ (Virat Tiwari), తండ్రి తివారీ బాబు, నివాసం ఎంబీర్ నగర్ కాలనీ, ఇబ్రహీంపట్నం గ్రామం మండలం, రంగారెడ్డి జిల్లా అనే బాలుడు తప్పిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. సదరు బాలుడు స్థానిక పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు తక్షణమే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల (సీసీటీవీ) ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ఆధారంగా బాలుడి ఆచూకీని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల సమయస్ఫూర్తి, చాకచక్యం సీసీ కెమెరాల ఫుటేజీల పరిశీలన ద్వారా కొన్ని గంటల వ్యవధిలోనే బాలుడిని సురక్షితంగా గుర్తించి, అతని తల్లికి అప్పగించారు.తప్పిపోయిన తమ కుమారుడిని అతి తక్కువ సమయంలోనే క్షేమంగా గుర్తించి అప్పగించిన ఇబ్రహీంపట్నం పోలీసులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

యాచారం సర్వే నెంబర్ 121 లో భారీ డంపింగ్ యార్డ్

- **వ్యర్థ పదార్థాలతో విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు**
- **ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి**
- **యాచారం గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం**



విశాల భారతి ఇబ్రహీంపట్నం; యాచారం గ్రామం, మండలం సర్వేనెంబర్ 121 లో భారీ డంపింగ్ యార్డ్ వ్యర్థ పదార్థాలతో విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని సోమవారం యాచారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో అయ్యప్పకు గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం వార్డు సభ్యులు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం మాట్లాడుతూ గ్రామంలో డంపింగ్ యార్డ్ వల్ల కాలుష్యం ఏర్పడుతుందని, గ్రామ ప్రజలు రకరకాల వ్యాధులతో అనారోగ్యం పాలవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరిగూడెం మంగ కృష్ణ, వార్డు సభ్యులు మారోజు ప్రదీప్ చారి, లక్ష్మి, జిల్లా శ్రీనాథ్, మహమ్మద్ పొతిలిబెగం, మస్కు యాదగిరి, మహమ్మద్ సాజిద్, బెల్లి వైష్ణవి, రమేష్,ఎండి పాషా, నారీమల్ల లావణ్య,వెంకటేష్, నారిమల్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తరచూ ప్రమాదాలు

- **స్పీడ్ బ్రేకరలతో చెక్ పెట్టండి**

ముషీరాబాద్,విశాల భారతి:




రాంనగర్ గుండు నుండి జామ్ ఉస్మానియా వెళ్లే 86, 107 బస్సు రూట్ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు చిన్నగా ఉండడం రెండు వైపులా వాహనాల రద్దీ షణ్ముఖ టిఫిన్స్ వద్ద రోడ్డు క్రాస్ ఉండడం వల్ల స్పీడ్ గా వచ్చే వాహనాలకు ఎదుటి వాహనాలు కనబడకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. షణ్ముఖ టిఫిన్స్, బాలాజీ కిరాణం వద్ద ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేసి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు, లలిత నగర్ కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో భారీగా పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- **తొమ్మిది మందిపై కేసు నమోదు.. రూ.9.30 లక్షల నగదు, ఆరు సెల్‌ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం**

రాజేంద్రనగర్, విశాల భారతి : మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమ పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి భారీ మొత్తంలో నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేయగా, ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారు పోలీసుల రాకను గమనించి పరారయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటల్ షా బాబా దర్గా సమీపంలోని వట్టేపల్లిలో ఉన్న కేకేకే మా ఫర్ ఫామ్‌హౌస్‌లో అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నవంబర్ 16న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు పెట్రోలింగ్ సిబ్బంది, పంచ సాక్షులతో కలిసి ఫామ్‌హౌస్‌పై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకోగా, మరికొందరు అక్కడి నుంచి తప్పించుకున్నారు. విచారణలో పట్టుబడిన వారు గత కొన్ని నెలలుగా ఫామ్‌హౌస్‌లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఫామ్‌హౌస్ యజమాని ఖదీర్‌కు అతని అనుచరులాలు షీలా అలియాస్ సామ్ ద్వారా పేకాట నిర్వహణకు సంబంధించి 10 శాతం కమీషన్ చెల్లిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో రూ.9,30,620 నగదు, ఆరు స్మార్ట్‌ఫోన్లు, ఆరు సెట్ల పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఖదీర్, బాబానగర్‌కు చెందిన షీలా అలియాస్ సామ్, మోత్కూరి నర్సింహ (42), మహమ్మద్ అస్లాం (30), మహమ్మద్ జమీల్ (30), ఇన్నారెడ్డి (52), శేఖర్ బాబు (44), మీర్జా, యూసుఫ్‌లపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అక్రమ పేకాట, జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.



డివైడర్ నిర్మించారు... ప్రమాద సూచికలు మరిచారు

- **ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమే ఈ ప్రమాదాలంటున్న వాహనదారులు**
- **వైఫల్యం ఎవరిది అంటున్న జనం ?**

అశ్వాపురం-విశాల భారతి :



రహదారులపై వాహనాల రాకపోకలు సురక్షితంగా సాగేందుకు ఏర్పాటు చేయాల్సిన రక్షణ చర్యలే కొరవడితే ప్రయాణం ప్రమాదకరంగా మారుతుందని వాహనదారులు అంటున్నారు. అశ్వాపురం మండల కేంద్రంలో రహదారిపై నిర్మించిన డివైడర్ వాహనదారులకు భద్రత కల్పించాల్సింది పోయి ప్రమాదాలకు కారణమవుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. డివైడర్ నిర్మాణం చేపట్టిన అధికారులు దానికి అవసరమైన ప్రమాద సూచికలు, రేడియం స్టిక్కర్లు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయడాన్ని విస్మరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సూచికలు లేక.. తరచూ జరుగుతున్న ప్రమాదాలు:

డివైడర్ నిర్మాణం పూర్తయినప్పటికీ రాత్రి వేళల్లో అది వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా ఎలాంటి ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని వాహనదారులు వాపోతున్నారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వెలుగులో డివైడర్ సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారని వారు చెబుతున్నారు. కొత్తగా ఆ మార్గంలో ప్రయాణించే వారికి డివైడర్ ఎక్కడ ప్రారంభమవుతుందో, ఎక్కడ ముగుస్తుందనే విషయం ముందుగా తెలియకపోవడం ప్రమాదాలు జరగడానికి కారణమని స్థానికులు అంటున్నారు. కూడా ప్రాణాల మీదకు తెచ్చే పరిస్థితులు ఉన్నాయని పలువురు వాహనదారులు చెబుతున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత చేపట్టే రక్షణ చర్యలకంటే ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అధికారుల బాధ్యత అని ప్రజలు గుర్తుచేస్తున్నారు.

ఆర్ అండ్ బి శాఖ స్పందించాలంటూ జనం :

డివైడర్ నిర్మాణ పనులు చేపట్టిన సమయంలోనే రహదారి భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటించాల్సి ఉన్నప్పటికీ, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం అధికారుల పనితీరుపై ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి డివైడర్ ప్రారంభం నుండి ముగింపు ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్లు, రిఫ్లెక్టర్లు అమర్చాలని వాహనదారులు కోరుతున్నారు. అవసరమైన చోట్ల రాత్రివేళల్లో కనిపించేలా బ్లింకింగ్ లైట్లు, రహదారి మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని కోరున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి అశ్వాపురం మండల కేంద్రంలోని ఈ డివైడర్ పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

మీ సేవ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ శూన్యం

- **పంచాయతీలలో ఉండాల్సిన మీ సేవలు మండల కేంద్రంలోకి**
- **ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మీసేవ నిర్వాహకులు**
- **పట్టించుకోని సంబంధిత శాఖ అధికారు**

అశ్వాపురం-విశాల భారతి :



మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత చేరవు కావాలన్నా ఉద్దేశంతో మంజూరి చేసిన మీసేవ కేంద్రాలు ప్రజా సేవను మరచి వ్యాపార కేంద్రాలుగా విరజిల్లుతున్నాయని బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు వెన్న అశోక్ కుమార్ ఆరోపించారు. గ్రామపంచాయతీలకు మంజూరైన మీసేవల ద్వారా ప్రజలకు చేపట్టాల్సిన కార్యకలాపాలను నిర్వాహకులు ఎందుకు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు అధికారులు చెప్పాలని ఆయన అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మీసేవల నిర్వహణ తీరు అత్యంత దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీ సేవల ద్వారా ప్రజలకు అందిస్తున్నప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మీసేవ ఆపరేటర్లు మంగళం ఆడుతూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఆయన తెలిపారు. అశ్వాపురం మండలంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, సేవల ధరలపై పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. రెవెన్యూ కార్యాలయాల ద్వారా ప్రజలు పొందాల్సిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు పౌరులకు రెవెన్యూ శాఖ ద్వారా అందించాల్సిన మరికొన్ని ధ్రువీకరణ, భూ విభాగాలకు సంబంధించిన సేవల కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయించే ప్రజల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుములు వసూలు చేస్తున్నారని ఆయన ఆయన తెలిపారు. ప్రతి మీసేవ కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన సేవల ధరల పట్టికను తప్పనిసరిగా ఏర్పాటు చేయించాలని, నిర్ణీత ధరల కంటే ఎక్కువ వసూలు చేసే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ఎన్ని మీసేవ కేంద్రాలు ఉన్నాయి? ఎక్కడెక్కడ మంజూరు చేశారో ? వాటిని ఏయే గ్రామాలు, ప్రాంతాలకు మంజూరు చేషారన్న అంశాలపై అధికారులు పరిశీలన చేసి కేటాయించిన ప్రాంతాలలోనే మీసేవ కేంద్రాలు నిర్వహణ జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారని, తద్వారా రెవెన్యూ ద్వారా పౌరులు పొందాల్సిన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు మరింత సౌలభ్యతగా ఉంటుందని ఆయన అన్నారు. పంచాయతీలలో సేవలందించేందుకు మంజూరు చేసిన మీసేవ కేంద్రాలు మండల కేంద్రంలో నిర్వహణ చేపట్టడం వలన ప్రజలు మండలం నలుమూలల నుండి సుమారు 20 కిలో మీటర్ల దూరం ప్రయాణించి మండల కేంద్రానికి ధ్రువీకరణ పత్రాల కోసం రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తద్వారా ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, అంతేకాకుండా మీసేవ కేంద్రాల నిర్వహణపై రెవెన్యూ శాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టకపోవడం వలన ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా వసూలు చేస్తున్నారని పలువురు దరఖాస్తుదారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి కేటాయించిన ప్రాంతాలలోనే మీసేవలు నిర్వహణ జరిగేలా చర్యలు చేపట్టడంతో పాటు ధరల పట్టిక బోర్డులను ప్రజలకు కనిపించేలా మీ సేవ కేంద్రాలలో ఏర్పాటు చేయించాలని ఆయన కోరారు.

గోకుల్ నగర్‌లో చీకటి రాజ్యం.. దొంగలకు అడ్డాగా కాలనీ!



- **రోడ్ నెంబర్ 1, 2, 3, 4లో అర్ధరాత్రి వీధి దీపాలు బంద్!**
- **పది రోజులుగా ఇదే పరిస్థితి.. బైకుల నుంచి పెట్రోల్, వాహనాల విడిభాగాల చోరీ!**
- **కూలిపోయిన ప్రహరీ గోడ.. గంజాయి సేవిస్తున్న గుర్తుతెలియని వ్యక్తుల సంచారం?**
- **అధికారుల నిర్లక్ష్యంపై గోకుల్ నగర్ వాసుల ఆగ్రహం**

నాచారం, విశాలభారతి:

గోకుల్ నగర్ కాలనీలోని రోడ్ నంబర్లు 1, 2, 3, 4లో గత పది రోజులుగా రాత్రి వేళల్లో వీధి దీపాలు ఆగిపోతుండటంతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ అర్ధ రాత్రి సుమారు 2 గంటల సమయంలో స్ట్రీట్ లైట్లు బంద్ అవుతుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా కావాలనే వీధి దీపాలను ఆఫ్ చేస్తున్నారా? లేక సాంకేతిక సమస్యా? అనేది అంతుచిక్కడం లేదు.ఈ సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా తాత్కాలికంగా మరమ్మతులు చేసి వెళ్లిపోతున్నారని, మరుసటి రోజు మళ్లీ అదే పరిస్థితి పునరావృతమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు లేని చీకటిని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాలనీలో పార్కింగ్ చేసిన బైకుల నుంచి పెట్రోల్ దొంగిలించడంతో పాటు బైకులు, కార్లకు సంబంధించిన విలువైన వస్తువులను అపహరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రోడ్ నంబర్ 3 వద్ద కూలిపోయిన ప్రహరీ గోడ ప్రాంతం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు కాలనీలోకి ప్రవేశిస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. బోడుప్పల్, బుల్లిగూడెం, పెద్దకంచవైపు నుంచి వచ్చే కొందరు వ్యక్తులు ఆ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు కాలనీ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాలనీ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించాలి గోకుల్ నగర్ రోడ్ నెంబర్ 1, 2, 3, 4లో వీధి దీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని, రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, కూలిపోయిన ప్రహరీ గోడకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై నిఘా ఏర్పాటు చేసి, చోరీలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాలనీ పెద్దలు నిర్లక్ష్యం వీడి గోకుల్ నగర్ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

రాజేంద్రనగర్ జోన్‌లో యూసీడీ కార్యకలాపాలపై సమీక్ష

- **స్వయం సహాయక సంఘాల ఏర్పాటును వేగవంతం చేయాలి**



రాజేంద్రనగర్,విశాల భారతి : రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన విభాగం (యూసీడీ) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన యూసీడీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూసీడీ అదనపు కమిషనర్ అనితా గ్రేస్, జాయింట్ కమిషనర్ రాధా, ప్రాజెక్ట్ ఆఫీసర్ మమతాబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోన్ పరిధిలో అమలవుతున్న స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల అనుసంధానం తదితర కార్యక్రమాల పురోగతిని సీఓలు, పీఓలు, ఆర్పీలతో అధికారులు సమగ్రంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలు తీరును తెలుసుకుని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ప్రతి ఆర్పీ నెలాఖరులోగా కనీసం 10 కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సంఘాల ఏర్పాటు మాత్రమే కాకుండా వాటి కార్యకలాపాలు నిరంతరం కొనసాగించేలా క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ నెలాఖరులోగా కనీసం రూ.50 లక్షల మేర బ్యాంకు రుణాలు మంజూరయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అర్హత కలిగిన మహిళా సంఘాలకు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన మహిళలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ దిశగా యూసీడీ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పురోగతిని సాధించాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, పేదరిక నిర్మూలన లక్ష్యంగా యూసీడీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో స్పష్టం చేశారు.

చిత్రపురిలో అక్రమ నిర్మాణంపై అధికారుల కొరడా

- **రెండు నోటీసులు బేఖాతర్.. అక్రమ కట్టడం సీజ్**



రాజేంద్రనగర్, విశాల భారతి : మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపట్టిన అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. చిత్రపురి హెచ్ఐజీ డూప్లెక్స్ బ్లాక్ నంబర్ 3లో వల్లభనేని అనిల్ కుమార్ నివాసం పైన అక్రమంగా నిర్మించిన అదనపు సింగిల్ బెడ్‌రూమ్ గదిని అధికారులు సీజ్ చేశారు. మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిర్మాణ పనులు కొనసాగించడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. చిత్రపురి హెచ్ఐజీ డూప్లెక్స్ ఇళ్ల నిర్మాణాలకు హెచ్ఎండీఏ అనుమతులు మంజూరు చేసింది. అయితే ఆ అనుమతులకు విరుద్ధంగా వల్లభనేని అనిల్ కుమార్ తన నివాసం పైన అదనంగా సింగిల్ బెడ్‌రూమ్ గదిని నిర్మించినట్లు ఫిర్యాదులు అందాయి. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనతో పాటు భవన భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై కలగార సుధీర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నిర్మాణదారుడు సింగిల్ బెడ్‌రూమ్ గదిని సోలార్ ఏర్పాటు కోసమంటూ చెబుతున్నప్పటికీ, వాస్తవంగా గది నిర్మాణం చేపడుతున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసం సంబంధిత సంస్థల ప్రతినిధులు వచ్చి స్థలాన్ని పరిశీలించి, అవసరమైన కొలతలు తీసుకొని తమ నిబంధనలకు అనుగుణంగా ప్యానెళ్లను ఏర్పాటు చేస్తారని, అందుకు భిన్నంగా పూర్తిస్థాయిలో గదిని నిర్మించడం అనుమానాలకు తావిస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఫిర్యాదుపై స్పందించిన మున్సిపల్ అధికారులు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు నిలిపివేయకపోవడంతో తీవ్రంగా స్పందించారు. నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టి అక్రమంగా నిర్మించిన సింగిల్ బెడ్‌రూమ్‌ను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టేవారిపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించాలనే విషయాన్ని ఈ చర్య మరోసారి స్పష్టం చేసింది. అధికారులు చేపట్టిన చర్యల పట్ల చిత్రపురి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే అక్రమ నిర్మాణాన్ని కేవలం సీజ్ చేయడంతో సరిపెట్టకుండా, సంబంధిత నిబంధనలు, చట్టపరమైన ప్రక్రియను అనుసరించి పూర్తిగా కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇతరులు కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలకు పాల్పడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, హెచ్ఎండీఏ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చర్యలు తీసుకోవాలని చిత్రపురి వాసులు డిమాండ్ చేస్తున్నారు.

మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై ప్రమాదకర స్టంట్లు

- **నలుగురిపై కేసు నమోదు**

రాజేంద్రనగర్, విశాల భారతి : ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా ఫ్లైఓవర్‌పై ప్రమాదకర వాహన విన్యాసాలకు పాల్పడిన నలుగురు యువకులపై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి బహదూర్‌పురా జూ పార్క్ మధ్య ఉన్న మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 16వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో నలుగురు యువకులు రెండు యాక్టివా స్కూటర్లపై ఫ్లైఓవర్‌పైకి చేరుకున్నారు. అక్కడ ఇతర వాహనదారులకు, ప్రజలకు ప్రమాదం కలిగించే విధంగా వాహనాలతో విన్యాసాలు చేస్తూ ఫోటోలు దిగుతుండగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పింజరి అలీమ్ (21), షేక్ హుజైఫ్ (22), షేక్ యమాన్ (22)తో పాటు మరో మైనర్ బాలుడిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1217/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 125, 289, 292, 3(5) సెక్షన్లతో పాటు మోటారు వాహనాల చట్టంలోని 181, 183, 190(ii) సెక్షన్ల కింద చర్యలు చేపట్టారు. అనంతరం యువకులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. రహదారులపై ఇలాంటి ప్రమాదకర విన్యాసాలు చేయడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని పోలీసులు హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చే



'మైసా'లో బ్యూటిఫుల్ మెలోడీ

ఏనాటి వరమో నువ్వు

నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న పాన్ ఇండియా సినిమా 'మైసా'పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ ఈ సినిమాను భారీ స్థాయిలో, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'ఓ మైసా రే'లో రష్మిక చాలా పవర్‌ఫుల్, ఫెరోషియస్ అవతార్‌లో కనిపించి తన పాత్ర ఎలా ఉండబోతుందో చూపించారు. మొదటి పాటలోని హై ఎనర్జీ, యాక్షన్ మూడ్‌కు భిన్నంగా ఇప్పుడు మేకర్స్ రెండో పాట 'ఏనాటి వరమో నువ్వు'ను రిలీజ్ చేశారు. చక్కని మెలోడీతో పాటు భావోద్వేగాలతో ఈ పాట వినేవారిని ఆకట్టుకుంటోంది. జేక్స్ బిజోయ్ ఈ పాటకు మంచి మెలోడీని అందించారు. వినసొంపైన ట్యూన్‌తో పాటు భావోద్వేగాలు కలిసేలా కంపోజ్ చేశారు. కృష్ణ తేజస్వి తన వాయిస్‌తో పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. రెహమాన్ రాసిన లిరిక్స్ ఒక తండ్రికి తన కూతురిపై ఉండే నిస్వార్థమైన ప్రేమను, ఆప్యాయతను చక్కగా తెలియజేస్తున్నాయి. జీవితంలో అత్యంత స్వచ్ఛమైన, విలువైన బంధాల్లో ఒకటైన తండ్రి, కూతుళ్ల అనుబంధాన్ని ఈ పాట చాలా అందంగా చూపిస్తుంది. పాటలోని ఆప్యాయత, అమాయకత్వం, భావోద్వేగాలు వినేవారిని వెంటనే కనెక్ట్ చేస్తాయి. ఈ పాటలో మైసా చిన్నప్పటి రోజులను చూపించారు. ఆమె వ్యక్తిత్వంలోని మరో కోణాన్ని పరిచయం చేశారు. చిన్నప్పటి నుంచే ధైర్యంగా, సాహసాలు చేయడానికి ఇష్టపడే అమ్మాయిగా మైసాను చూపించారు.ఈ చిత్రం నవంబర్ 27న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి థియేటర్లలో రిలీజ్ కానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.